# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 221 సోమవారం 19 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- భద్రాచలం వచ్చిన మల్లు భట్టి విక్రమార్క
- మహిళా సంఘాలకు శుభవార్త చెప్పిన డిప్యూటీ సీఎం
- కాంగ్రెస్ పాలనలో మహిళలను మహాలక్ష్మిగా చూసుకుంటామని వెల్లడి

హైదరాబాద్

తెలంగాణలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో మహిళలను మహాలక్ష్మిగా చూసుకుంటామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. జీతాలు సకాలంలో అందని ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలకు ఇబ్బంది లేకుండా -మిగతా3లో

# 2050 మెగా మాస్టర్ ప్లాన్



## తెలంగాణ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందేలా ప్లాన్


- హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం మాజీ సీఎం చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ ఎంతో కృషి చేశారు
- రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది
- హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్ రోడ్డును చంద్రబాబు ప్రతిపాదన చేశారు
- రీజనల్ రింగ్ రోడ్డును త్వరలో తీసుకోస్తాం
- రింగ్ రోడ్డు చుట్టూ ట్రైన్ సదుపాయం కూడా కల్పించబోతున్నాం
- 30 ఏళ్లుగా రాజకీయాలు ఎలా ఉన్నా హైదరాబాద్ అభివృద్ధి మాత్రం ఆగలేదు: రేవంత్ రెడ్డి

హైదరాబాద్

భాగ్యనగరం హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత ముప్పై ఏళ్లలో హైదరాబాద్ నగరం అభివృద్ధి కోసం మాజీ సీఎం చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్ రోడ్డును చంద్రబాబు ప్రతిపాదన చేశారని, దానిని కొనసాగించి చంద్రబాబు పూర్తి చేశారని గుర్తు చేశారు. రీజనల్ రింగ్ రోడ్డును త్వరలో తీసుకోస్తామని, రింగ్ రోడ్డు చుట్టూ ట్రైన్ సదుపాయం కూడా కల్పించబోతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌తో తెలంగాణ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందేలా ప్లాన్ సిద్ధం చేశామని, 2050 మెగా మాస్టర్ ప్లాన్ ద్వారా ముందుకెళ్తామని పేర్కొన్నారు. నానక్ రామ్ గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనం ప్రారంభించిన సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని, ఫార్మా సిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పక్కన ప్రమాదకరమైన డ్రగ్ -మిగతా3లో


# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే

- కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బీజేపీ నేతలకు నొప్పి లేస్తున్నది
- బీఆర్ఎస్, కేసీఆర్ మీద బురదజల్లిన బీజేపీ కాంగ్రెస్‌ను హామీల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదు
- ఉచిత బస్సు తప్ప 72 రోజులలో కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు
- హరీశ్‌రావు జవాబులకు తట్టుకోలేకపోయారు
- రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ?
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బీజేపీ నేతలకు నొప్పి లేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్, కేసీఆర్ మీద బురదజల్లిన బీజేపీ కాంగ్రెస్‌ను హామీల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదని నిరంజన్ రెడ్డి అడిగారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉచిత బస్సు తప్ప 72 రోజులలో కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలు, హామీలకు పరిష్కారం లేదు.. ప్రత్యామ్నాయం లేదు. గత ప్రభుత్వం ఏం చేసింది..? అంతకన్నా ఏం మెరుగ్గా చేస్తాం అన్నది ప్రభుత్వం చెప్పకపోవడం విచారకరం. కాంగ్రెస్ -మిగతా3లో



## మారిషస్ దేశంలో డిజిటల్ చెల్లింపులకు అనుమతి

- గత కొన్ని రోజుల ముందు వరకు యూపీఐ పేమెంట్స్ కేవలం దేశానికి మాత్రమే పరిమితమై ఉండేవి
- సమీప దేశమైన శ్రీలంక, భూటాన్, మారిషస్, ఫ్రాన్స్, యూఏఈ, సింగపూర్, నేపాల్ దేశాల్లో కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు
- ఇండియాలో కాకుండా మొదటిసారి యూపీఐ సేవలను అనుమతించిన దేశం భూటాన్

# కొనసాగుతున్నా బదిలీల పర్వం

- తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీలు..
- తాజాగా ఏకంగా 62 మంది డీఎస్పీలు బదిలీ
- ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు వివిధ శాఖల్లోని పలువురు అధికారులను ట్రాన్స్‌ఫర్
- డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీలందరికీ ప్రభుత్వం పోస్టింగ్

హైదరాబాద్

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇక, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఏకంగా 62 మంది డీఎస్పీలు బదిలీ అయ్యారు. వివరాల ప్రకారం.. తెలంగాణలో అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు వివిధ శాఖల్లోని పలువురు అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయగా.. తాజాగా -మిగతా3లో







# పెరుగుతున్న రేవంత్ గ్రాఫ్

వాస్తవానికి టీపీసీసీ అధ్యక్షుడు అయిన నాటి నుంచి తెలంగాణలో రేవంత్ గ్రాఫ్ పెరుగుతోంది. పీసీసీ పగ్గాలు చేపట్టిన మొదట్లో అసలైన కాంగ్రెస్ వాదులం అంటూ కోమటిరెడ్డి బ్రదర్స్, హనుమంతరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లాంటి వాళ్లు విభేదించినా తర్వాత అధిష్టానం జోక్యంతో సర్దుకుపోయారు. దీంతో క్రమంగా రేవంత్ పార్టీపై పట్టు సాధించారు.

-3లో

# మారిషస్ దేశంలో డిజిటల్ చెల్లింపులకు అనుమతి

డిజిటల్ చెల్లింపులు వచ్చిన తరువాత భారతదేశంలో చిన్న కిరాణా షాపు దగ్గర నుంచి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు చేతిలో డబ్బు ఉంచుకోవాల్సిన అవసరమే లేకుండా పోయింది. గత కొన్ని రోజుల ముందు వరకు యూపీఐ పేమెంట్స్ కేవలం దేశానికి మాత్రమే పరిమితమై ఉండేవి. కాగా మారుతున్న కాలంలో పెరుగుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకుని యూపీఐ పేమెంట్స్ విదేశాలకు కూడా వ్యాపించాయి. ప్రస్తుతం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ అనేది విదేశాల్లో కూడా చెల్లుబాటు అవుతుండటంతో ఆయా దేశాల కరెన్సీలతోనే చెల్లింపులు జరుగుతున్నాయి. కాబట్టి విదేశాలకు వెళ్లేవారు ప్రత్యేకించి ఆ దేశ కరెన్సీని తమతో పాటు తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం యూపీఐ చెల్లింపులు భారతదేశంలో మాత్రమే కాకుండా.. సమీప దేశమైన శ్రీలంక, భూటాన్, మారిషస్, ఫ్రాన్స్, యూఏఈ, సింగపూర్, నేపాల్ దేశాల్లో కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. శ్రీలంకలో పర్యటించే భారతీయులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు. మారిషస్ దేశంలో కూడా ఇండియన్స్ డిజిటల్ చెల్లింపులకు అనుమతి ఉంది. మారిషస్ వాసులకు కూడా మన దేశంలో ఆ సదుపాయం కల్పించారు, కాబట్టి వారు కూడా మనదేశంలో




డిజిటల్ చెల్లింపులు చేసుకోవచ్చు. ఇండియాలో కాకుండా మొదటిసారి యూపీఐ సేవలను అనుమతించిన దేశం భూటాన్. 2012 జులై 13న ఆ దేశంలో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీని కోసం భీమ్ యాప్ – భూటాన్ రాయల్ మానిటరీ అథారిటీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. భారతదేశ మూడవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి యూఏఈ యూఏఈలోని ప్రధాన బ్యాంకు మష్రెక్‌తో కలిసి కొద్ది రోజుల క్రితం దేశంలో యూపీఐ చెల్లింపులను స్వీకరించడానికి సంబంధించి భారత ప్రభుత్వంతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఫ్రాన్స్ లైరా నెట్‌వర్క్‌తో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవలే భాగస్వామ్య కుదుర్చుకున్నాయి. ఫోన్‌పే డేటాబేస్ ప్రకారం యూపీఐ చెల్లింపులకు మద్దతు ఇచ్చే బ్యాంకుల జాబితా..

బ్యాంక్ ఆఫ్ బరోడా
బ్యాంక్ ఆఫ్ ఇండియా
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
కెనరా బ్యాంక్
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
ESAF స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్
ఇండియన్ బ్యాంక్
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
పంజాబ్ – సింధ్ బ్యాంక్
పంజాబ్ నేషనల్ బ్యాంక్
సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
కాస్మోస్ బ్యాంక్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# తిండి గింజలు కరువై గడ్డి తింటున్న 'గాజా' పాలస్తీనియన్లు!

ఇజ్రాయెల్– హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధ పరిణామాలు గాజా సరిహద్దులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. గాజాలో తలదాచుకుంటున్న పాలస్తీనియన్లు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తిండి గింజలు కరువై, ప్రాణాలు నిలుపుకునేందుకు కలుపుమొక్కలు, ఆకులు, చివరికి గడ్డి కూడా తింటూ కాలం గడుపుతున్నారని మీడియా సంస్థ అల్ జజీరా పేర్కొంది గాజాలో లక్షలాది మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే తెలియజేసింది. దాదాపు 20 లక్షల మంది పాలస్తీనియన్లు తమ ఇళ్లను, జీవనోపాధిని కోల్పోయి చివరికి కడుపును కూడా నింపుకోలేని పరిస్థితికి చేరుకున్నారు. ఇజ్రాయెల్ దాడి ఇంకా కొనసాగుతున్నందున గాజాలోని పాలస్తీనియన్లు ఆకలితో అలమటిస్తున్నారని అల్ జజీరా కరస్పాండెంట్ తారెక్ అబూ అజౌమ్ తెలిపారు. దక్షిణ గాజాలోని తలదాచుకున్న ప్రజలు ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా అందుతున్న నిత్యావసర సామాగ్రిపై ఆధారపడి కాలం గడుపుతున్నారని పేర్కొన్నారు. గాజాలో 1949 నుండి సేవలు అందిస్తున్న నోబెల్ శాంతి బహుమతి పొందిన క్వేకర్ సంస్థకు చెందిన అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీస్ కమిటీ జనరల్ సెక్రటరీ జాయిస్ అజ్లౌనీ



మాట్లాడుతూ గాజాలో ఆకలి చావులు తీవ్ర స్థాయిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. గాజాలోని ప్రజలంతా ఆకలితో అలమటిస్తున్నారని, ఇలాంటి విపత్తు ఎన్నడూ చూడలేదని తమ సిబ్బంది చెబుతున్నారని జాయిస్ అజ్లౌనీ పేర్కొన్నారు.

# అత్యంత ప్రజాదారణ కలిగిన సీఎం ఎవరో తెలుసా?

**న్యూఢిల్లీ:** దేశంలో అత్యంత ప్రజాదారణ(పాపులారిటీ) కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచినట్లు ఓ మీడియా సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వే నివేదికలో పేర్కొంది. సుమారు రెండు దశాబ్దాలకు పైగా సీఎంగా కొనసాగుతున్న నవీన్ పట్నాయక్.. దేశంలోనే అత్యంత ప్రజాధారణ కలిగిన ముఖ్యమంత్రిగా నిలవటం విశేషం. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రెండో స్థానంలో నిలిచారు. అనూహ్యంగా త్రిపుర రాష్ట్ర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ప్రజాదరణలో ఐదో స్థానంలో నిలిచారు. నవీన్ పట్నాయక్: 2000 సంవత్సరం నుంచి అధికారంలో ఉన్న 77 ఏళ్ల నవీన్ పట్నాయన్ సర్వే నివేదికలో మొదటి స్థానంలో నిలిచారు. సర్వే ప్రకారం 52.7 శాతం ప్రజాదరణతో టాప్‌లో ఉన్నారు. బిజూ జనతా దళ్ పార్టీ చీఫ్ అయిన నవీన్ పట్నాయక్.. దేశంలో ఎక్కువ కాలం సీఎం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రుల్లో ఒకరు. యోగి అదిత్యనాథ్: 2017 నుంచి అధికారంలో ఉన్న ఉత్తప్రదేశ్ 21వ సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్వేలో అత్యంత ప్రజాదారణ పొందిన సీఎంలలో రెండో స్థానంతో నిలిచారు. యోగి 51.3 శాతం పాపులారిటిని కలిగి



ఉన్నారు. సుమారు ఆయన ఏడేళ్లగా సీఎం సేవలు అందిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఎక్కవ కాలం సీఎంగా ఉన్న పేరు యోగికి ఉండటం విశేషం.


**హిమంత బిశ్వ శర్వ :**
అస్సాం(అసోం) సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రజాదరణ పొందిన మూడో సీఎంగా నిలిచారు. 48. 6 శాతం ప్రజాదారణ కలిగి ఉన్నారు. గతంలో కాంగ్రెస్ నేతగా ఉన్న హిమంత.. 2015తో బీజేపీలో చేరారు. 2021 నుంచి ఆయన అస్సాంకు 15వ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.

**భూపేంద్ర పటేల్:**
గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ప్రజాదారణలో నాలుగో స్థానంలో నిలిచారు. 42. 6 శాతం పజాదారణను భూపేంద్ర పటేల్ కలిగి ఉండటం గమనార్హం?. సెప్టెంబర్, 2021 నుంచి భూపేంద్ర పటేల్ సీఎం కొనసాగుతున్నారు. గుజరాత్ 17 వ సీఎం భూపేంద్ర పటేల్.

**మాణిక్ సాహా:**
ఈశాన్య రాష్ట్రమైన మాణిక్ సాహా అత్యంత ప్రజాదాన విషయంలో టాప్ 5లో చోటు దక్కించుకున్నారు. 41.4 శాతం ప్రజాదారణను మాణిక్ షా కలిగి ఉన్నారు. గతంలో కాంగ్రెస్ నేతగా ఉన్న మాణిక్ షా... 2016లో బీజేపీలో చేరారు. మే, 2022లో మాణిక్ షా.. రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు.

# సబ్ కా సాత్.. సబ్ కా వికాసే బీజేపీ లక్ష్యం

**న్యూఢిల్లీ:** బీజేపీ కార్యకర్తలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశాల రెండోరోజు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడుతున్నారని మోదీ అన్నారు. వచ్చే వంద రోజులు ఎంతో కీలకమని తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారంతా 18వ లోక్‌సభ ఎన్నికలకు ఓటు వేయబోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని మోదీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లు బీజేపీ గెలుస్తుందని మోదీ తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాసే బీజేపీ లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరు వద్దకు చేరుకోవాలని సూచించారు. నవ భారత్ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని పీఎం మోదీ అన్నారు. గత పదేళ్లలో దేశ రూపరేఖలు మారాయని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ భారీ మేజార్టీతో మళ్లీ అధికారంలోకి రాబోతోందని తెలిపారు.
ఈ పదేళ్లలో అవినీతి రహిత పాలన అందించాని.. ఇంకా చాలా నిర్ణయాలు తీసుకోవల్సి ఉందన్నారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని.. దేశమే ముఖ్యమని మోదీ అన్నారు. విపక్ష నేత కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు



400 స్థానాలు వస్తాయని అంటున్నారని తెలిపారు. దేశంలో ప్రభుత్వాలు మారుతుంటాయి.. కానీ వ్యవస్థలు అలాగే ఉంటాయని అన్నారు. అందుకే తమ పాలనలో పలు వ్యవస్థలను ప్రక్షాళన చేశామని తెలిపారు. ప్రతిపక్షాలవి అబద్ధపు వాగ్దానాలని.. తాము ఎన్నికల కోసం అబద్ధపు హామీలు ఇవ్వమని మోదీ స్పష్టం చేశారు. తాము తప్ప వికాస్ భారత్‌కు ఎవరూ హామీ ఇవ్వరని అ?న్నారు. అదే విధంగా 2029లో దేశంలో ఒలింపిక్స్ నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇంకా... '400సీట్లు గెలిచేందుకు పార్టీ నేతలంతా కష్టపడి పని చేయాలి. మోదీ గ్యారెంటీ వికసిత్ భారత్. ఎన్డీఏ వల్లే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. మోదీ 3.0లో దేశాన్ని ప్రపంచంలో మూడు ఆర్థిక వ్యవస్థగా పైకి తీసుకొస్తాం. ఈ పదేళ్ల కాలంలో 11వ నెంబర్‌లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను ఐదో నెంబర్‌కి తీసుకొచ్చా. 25 కోట్ల ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. పదేళ్లపాటు అవినీతి రహిత పాలన అందించాం. ... లోక్ సభ ఎన్నికల్లో 370 సీట్లు గెలవడమే లక్ష్యం. దేశ భవిష్యత్తుపై కాంగ్రెస్‌కు విజన్ లేదు. దేశ అస్థిరతకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణం. అవినీతి, వారసత్వ రాజకీయాలకు జనని కాంగ్రెస్. కులాల ఆధారంగా ప్రజలను విభజించాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోంది. రానున్న రోజుల్లో ప్రతి లబ్ధిదారుని కలవాలి. నేను పంపే ఉత్తరాన్ని లబ్ధిదారులకు ఇవ్వాలి. పదేళ్ల పాలన, రానున్న ఐదేళ్ల మన విజన్ వారి చేతికి ఇవ్వాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

## 'ఐఎస్‌ఐఎస్'కి అడ్డాగా ఆఫ్రికా దేశాలు?



ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్‌ఐఎస్) ఉగ్రవాద సంస్థ ఇప్పుడు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోంది. గత కొన్నేళ్లుగా అల్లకల్లోలంగా మారిన పశ్చిమ ఆఫ్రికా దేశాలు ఇప్పుడు 'ఐఎస్‌ఐఎస్'కి అనువైన గమ్యస్థానాలుగా మారుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. పేదరికం,ఆకలితో పాటు పశ్చిమ ఆఫ్రికా దేశాలు అంతర్యుద్ధంతో తల్లడిల్లుతున్నాయి. నైజర్, మాలి, బుర్కినా ఫాసో వంటి పశ్చిమ ఆఫ్రికా దేశాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకుని ఈ దేశాలలో తమ స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో నెలకొన్న రాజకీయ అస్థిరతతో పాటు అక్కడి తీవ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ స్థావరాలు ముప్పుగా పరిణమించాయని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. 'ఐఎస్‌ఐఎస్' విదేశాల్లో దాడులు చేయాలనుకుంటోందనే సమాచారం తమకు నిఘా వర్గాల ద్వారా అందిందని, అలాగే ఆ సంస్థ ఉగ్రవాదులు ఆఫ్రికన్ దేశాలను తమ కొత్త స్థావరంగా ఏర్పాటు చేసుకుంటున్నారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

## పంజాబ్‌లో ఒంటరి పోరు.. కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ వేర్వేరుగా.. ఒంటరిగానే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగాలని ఓ ఒప్పదం చేసుకున్నట్లు వెల్లడించారు. పంజాబ్‌లో ఇరు పార్టీలు ఒంటరిగా పోటీ చేయటంపై ఎటువంటి అభిప్రాయ బేధాలు లేవని స్పష్ట చేశారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేఖ్ సింఘ్వీ నివాసంలో ఏర్పాటు చేసిన లంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. 'ఇరు పార్టీల ఒప్పందం ప్రకారమే పంజాబ్‌లో ఒంటగా పోటీ చేస్తున్నాం. ఈ విషయంలో ఎటువంటి బేధాభిప్రాయాలు, వివాదం కానీ లేవు' అని కేజ్రీవాల్ తెలిపారు. ఇండియా కూటమిలో భాగంగా ఢిల్లీలో సీట్లపంపకంపై చర్చలు చివరికి వచ్చాయని తెలిపారు. 'ఢిల్లీలో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్నాం. ఢిల్లీలో ఇరుపార్టీల మధ్య సీట్ల పంపిణీ కసరత్తు జరుగోతోంది. ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ మధ్య పొత్తులేకపోతే బీజేపీకి తేలిక అవుతుంది' అని కేజ్రీవాల్ అన్నారు. ఇక.. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఏడు సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఏడు స్థానాల్లో బీజేపీ గెలుపొందిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 సీట్లలో తాము ఒంటరిగా పోటీ చేస్తామని రాష్ట్ర సీఎం భగవంత్‌సింగ్ మాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆప్ నిర్ణయాన్ని సైతం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ కూడా పంజాబ్‌లో ఒంటరిగానే బరిలోకి దిగాలనుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు.. మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక నిర్ణయం




**భోపాల్:** ఆర్థికంగా వెనుకబడిన జనరల్ కేటగిరీ కులాల వారికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయా అనే అంశాన్ని మధ్యప్రదేశ్ హైకోర్టు విచారించింది. ఈ విషయంలో చీఫ్ జస్టిస్ రవి విజయ? మలిమత్, జస్టిస్ విశాల్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లో స్పందనను తెలియజేయాలని ఆదేశించింది. అడ్వకేట్ యూనియన్ ఫర్ డెమొక్రసీ అండ్ సోషల్ జస్టిస్ సంస్థ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఇతర కులాల్లోని ఆర్థికంగా వెనుకబడిన వారిని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తించడం లేదని కోర్టుకు తెలిపింది. పేదలపై కులం పేరుతో ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని, ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధంగా భావించి కొట్టి వేయాలని పిటిషనర్ కోరారు.

## మంత్రి పదవుల ముసలం.. హస్తినలో ఎమ్మెల్యేలు బిజీ!

**న్యూఢిల్లీ:** జార?ండ్ ప్రభుత్వంలో మంత్రి పదవుల ముసలం పుట్టింది. చంపయ్ సోరేన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంతో తమకు మంత్రి పదవులు దక్కలేదని ఎనిమిది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అసంతృప్తితో ఉన్నారు. అక్కడితో ఆగకూండా ఆ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అధిష్టానాన్ని కలడానికి శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. తాజాగా చంపయ్ సోరేన్ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో కాంగ్రెస్‌కు చెందిన ఆలంగీర్ ఆలం, రామేశ్వర్ ఓరాన్, బన్నా గుప్తా, బాదల్ పత్రలేఖ్‌లకు మళ్లీ మంత్రి పదవులు ఇవ్వాలన్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై ఎమ్మెల్యేలు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'మేము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలను కలవడానికి ఢిల్లీ వచ్చాం. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ. వేణుగోపాల్, పార్టీ చీఫ్ మల్లికార్జున ఖార్గేతో మా సమస్యలు చెబుతాం' అని ఎమ్మెల్యే రాజేష్ కచాప్ తెలిపారు. ఢిల్లీ బయలుదేరే ముందు మరో ఎమ్మెల్యే కుమార్ జైమంగల్ అలియాస్ అనూప్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లోకి తీసుకున్న నలుగురు మంత్రుల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్నారు. అంత కంటే ముందు.. మంత్రి పదవులపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలు జేఎంఎం పార్టీకి చెందిన కొత్త మంత్రి బసంత్ సొరెన్‌ను కలిసి తమ అసంతృప్తి తెలియజేశారు. అయితే సమావేశం అనంతరం ఆయన మీడియాతో మట్లాడుతూ... 'రెండు పార్టీల మధ్య ఎటువంటి అనిశ్చితి లేదు. తామంతా ఐకమత్యంగా ఉన్నాం' అని చెప్పారు. మరోవైపు.. అసంతృప్త ఎమ్మెల్యేల కంటే ముందే సీఎం చంపయ్ సొరెన్, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ రాజేశ్ ఠాకూర్ ఢిల్లీలో చేరుకున్నారు. వీరు కూడా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేను కలవనున్నారు. కేబినెట్‌లో నలుగురు మంత్రుల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వకపోతే.. ఫిబ్రవరి 23న జరిగే అసెంబ్లీ సమావేశాలకు అసంతృప్త ఎమ్మెల్యేలు హాజరుకాకుండా జైపూర్‌వు వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం చంపయ్ సొరెన్ జనవరి 16 కొత్త కెబినెట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 2న హేమంత్ సొరెన్‌ను భూకుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో చంపయ్ సొరెన్ జార?ండ్‌కు కొత్త సీఎం బాధ్యతలు చేపట్టారు. జేఎంఎం–29, కాంగ్రెస్–17, ఆర్జేడీ–1 స్థానంతో జార?ండ్‌లో జేఎంఎం? సంకీర్ణం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

# తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే

-మొదటి పేజి తరువాయి


ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్‌లో సరిపడా కేటాయింపులు లేవు. 72 రోజులలోనే గ్యారంటీల అమలు సాధ్యం కాదని బడ్జెట్ ద్వారా తేల్చిచెప్పిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

**హరీశ్‌రావు జవాబులకు తట్టుకోలేకపోయారు..**

మేడిగడ్డలో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేళ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతున్నదని మాజీ మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు జవాబులకు కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి తట్టుకోలేకపో యారు. అందుకే అసెంబ్లీలో అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. సాంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరం అని పేర్కొన్నారు.

**రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ?**

15 నెలల క్రితం హిమాచల్, 8 నెలల క్రితం కర్ణాటకలో, 72 రోజుల క్రితం తెలంగాణలో.. 10, 5, 6 గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమయిందని ధ్వజమెత్తారు. తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్రంలో తిరిగి కరంటు కోతలు మొదలయ్యాయి. మూడెకరాలకు మించి రైతుబంధు ఇంత వరకూ ఇవ్వలేదు. రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ? ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ.15 వేలు ఇవ్వడం మీద ప్రభుత్వం స్పష్టం



చేయాలని డిమాండ్ చేశారు.

**ఏ చర్చకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్ధం**

కాళేశ్వరాన్ని అడ్డు పెట్టుకుని తప్పించుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉన్నదని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించండి. ప్రభుత్వం మీ చేతిలోనే ఉన్నది. ఏ చర్చకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్ధం. బీఆర్ఎస్ మీద కక్ష్యతో రైతులకు వచ్చే నీళ్ల విషయంలో అన్యాయం చేయవద్దు. కాళేశ్వరం కింద ఉన్న రిజర్వాయర్లు, టన్నెళ్లను వాడుకునేందుకు అవకాశం ఉన్నదని నిరంజన్ రెడ్డి తెలిపారు.

**చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలి..**

కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల సరఫరా విషయంలో స్పష్టత లేదు. పేర్లు మారుస్తారా ? ఏం చేస్తరో ప్రజలకు అందాల్సినవి అందేలా చూడండి. ఆలేరు మెడికల్ కళాశాల కొడంగల్‌కు తరలించడం పద్ధతి కాదు. చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్‌లో పెట్టాలి. వెనకబడ్డ కొడంగల్ అభివృద్ధిని మేము ఖచ్చితంగా హర్షిస్తాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలు**

వనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టు నిజాం రాజులు కట్టారని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటారు. శబరి నదికి తెలంగాణకు, కాళేశ్వరానికి అస్సలు సంబంధం లేదు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న దుగ్ధతో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలు. తెలంగాణ ప్రతి ఇంచు మీద కేసీఆర్‌కు అవగాహన ఉన్నది. అందుకే గత పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి చేశారు. గ్యారంటీల అమలు మీద ప్రజలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి. రైతుబంధు, రైతుభీమా, నీళ్లు, కరంటు, వరి ధాన్యం, పంటల కొనుగోళ్లు, వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్‌పై కచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంలో మాటతప్పితే విడిచిపెట్టేది లేదని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

# 2050 మెగా మాస్టర్ ప్లాన్

-మొదటి పేజి తరువాయి

తయారీ కంపెనీ ఏర్పాటు చేయడం సరైనది కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. "ఫార్మా సిటీలో మీరు ప్లాన్ చేస్తే మేము పల్లెలో ప్లాన్ చేస్తున్నాం. 10 నుంచి 15 గ్రామాల్లో ఫార్మాను ప్లాన్ చేస్తున్నామని, ఒకే ప్రాంతంలో 25 వేల ఎకరాల్లో ఫార్మా తీసుకొస్తే నగరం అంత కలుషితం అవుతుందని అన్నారు. ఎవరూ అపోహలకు లోనుకావొద్దని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సూచించారు. " రాజకీయంగా నాకు అవగాహన ఉంది. నిర్మాణ సంస్థలతో చర్చిస్తాం. మేము అంత అపర మేధావులమని భావించి నిర్ణయాలు తీసుకోబోం. అలా నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డ అవుతుంది. పరిపాలనపై నాకు కొంత సమయం కావాలి. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవగాహన లేకుండా అనుమతులు ఇస్తూ సంతకాలు పెడితే మాజీ హెచ్ఎండీఏ డైరెక్టర్ బాలకృష్ణ పరిస్థితి వస్తుంది" అని రేవంత్ రెడ్డి



వ్యాఖ్యానించారు.

**హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ**

గత మూడు దశాబ్దాలుగా రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ, హైదరాబాద్ అభివృద్ధి మాత్రం ఆగలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతోందని అన్నారు. హైదరాబాద్ పెట్టుబడులకు ఎంతో అనువైన ప్రాంతం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపై హైదరాబాద్ నగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ పేరిట మూడు భాగాలుగా విభజన చేసి, అభివృద్ధి పరంగా మరింత ముందుకు తీసుకెళతామని చెప్పారు. ఫార్మా సిటీలు కాదు... ఇకపై ఫార్మా విలేజ్ లు వస్తాయి అని రేవంత్ స్పష్టం చేశారు.

ఓఆర్ఆర్ కు చేరువలో పాతిక వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక వినూత్న సిటీని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వానిది విజన్-2050 అని పేర్కొన్నారు. తెలంగాణను సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపించేందుకు మాస్టర్ ప్లాన్ కు రూపకల్పన చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# టీడీపీలో ట్రబుల్ షూట్ టీమ్

**విజయవాడ :** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోపోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై తెలుగుదేశం పార్టీ కసరత్తును వేగవంతం చేసింది. వీలయినంత త్వరగా అభ్యర్థులను కొలిక్కి తేవాలని చంద్రబాబు నాయుడు భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలపై ఓ అవగాహనకు వచ్చిన చంద్రబాబు... మరికొన్ని సీట్లపై సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. పొత్తులో భాగంగా జనసేనకు ఇచ్చే సీట్లపై క్లారిటీ రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా టీడీపీ కోల్పోయే సీట్లపై ఇంకా కొలిక్కి రాలేదు. జనసేన కోరుకుంటున్న నియోజకవర్గాల్లో...టీడీపీ నుంచి చాలా మంది ఆశావహులు ఉన్నారు. వారంతా తమకు సీటు కావాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ తరపున సీట్లు ఆశిస్తున్న నేతలను బుజ్జగించేందుకు...చంద్రబాబు ప్రత్యేక టీంను తయారు చేశారు. పార్టీలోని సీనియర్లు, జూనియర్లతో కలిపి...దీన్ని ఏర్పాటు చేశారు. వీరంతా టికెట్లు ఇవ్వలేని నేతలను...పార్టీ కార్యాలయానికి బుజ్జగింపులు, సర్ది చెప్పడం ప్రారంభించారు. ఇప్పటికే 15-20 మంది నేతలకు టిక్కెట్లు లేవని కూడా టీడీపీ చెప్పేసినట్టు తెలుస్తోంది. మరికొందరికి టిక్కెట్ల విషయంలో క్లారిటీ ఇచ్చేసింది. 35-40 సెగ్మెంట్లల్లో అభ్యర్థుల ఎంపిక మీద ఇంకా క్లారిటీకి రావాల్సి ఉంది. ఈ సెగ్మెంట్లల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని అనుకున్నా.. కొద్దిగా కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది. ఆయా నియోజకవర్గాల్లో టికెట్లు ఆశిస్తున్న ఆశావహులను ముందు నుంచి ప్రిపేర్ చేస్తున్నట్టు కన్పిస్తోంది. టీడీపీ ఏర్పాటు చేసుకున్న ట్రబుల్ షూటింగ్ టీంలో సీనియర్ నేతలు మొదలుకుని.. జూనియర్ నేతల వరకు ఉన్నారు. వీరిలో కొందరు ఇప్పటికే ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పర్యటించారు. వివిధ సెగ్మెంట్లల్లో ఆశావహులు, జిల్లాలోని కీలక నేతల అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్టు సమాచారం. పశ్చిమ గోదావరి జిల్లాలో గోపాలపురం, కొవ్వూరు, చింతలపూడి వంటి సెగ్మెంట్లల్లో



అభిప్రాయ సేకరణ చేపట్టింది ట్రబుల్ షూట్ టీమ్. చింతలపూడి, కొవ్వూరు నియోజకవర్గాల నేతలను సెట్ చేసినట్లు తెలుస్తోంది. గోపాలపురం విషయంలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 10 స్థానాల్లో ఇబ్బందుల్లేకుండా ట్రబుల్ షూటింగ్ టీం తన పనిని చక్కబెట్టినట్టు సమాచారం. ట్రబుల్ షూటింగ్ టీంలోని సీనియర్ సభ్యులు....మైలవరం సీటు ఆశిస్తున్న సిట్టింగ్ ఇన్ చార్జ్, మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావుతో భేటీ అయింది. ప్రస్తుత పరిస్థితుల్లో మైలవరం సీటు బెట్టు వీడాలని...పెనమలూరు నుంచి పోటీ చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. పెనమలూరు స్థానం నుంచి దేవినేని ఉమమహేశ్వరరావు పోటీ చేస్తే...కలిసి వచ్చే అంశాలను కూడా ట్రబుల్ షూట్ టీం సభ్యులు వివరించినట్టు సమాచారం. తెలుగుదేశం పార్టీని, పార్టీ అధినేత చంద్రబాబును ఇరుకున పెట్టే విధంగా కామెంట్లు చేయవద్దని...వసంత కృష్ణప్రసాద్ పైన కామెంట్లు చేయవద్దని సూచించినట్లు తెలుస్తోంది. అప్పుడు తలూపిన దేవినేని ఉమ.. ఆ తర్వాత తన అనుచరులతో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేయించారు. మళ్లీ కామెంట్లు చేయడంతో...ఏం చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వం సీరియస్‌గానే ఫోకస్ పెట్టినట్టు సమాచారం. అటు ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గంలో కూడా ఆశావహులతో ట్రబుల్ షూటింగ్ టీం సభ్యులు విడివిడిగా భేటీ అయ్యారు. అటు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం వ్యవహారం దాదాపు చక్కబెట్టినట్టు తెలుస్తోంది. సీనియర్ నేతలకు టిక్కెట్లివ్వలేని పరిస్థితి ఉంటే.. వారి కోసం సీనియర్లను రంగంలోకి దింపుతోంది.

# స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అప్రూవర్

**విజయవాడ :** అవినీతి కేసుల్లో చంద్రబాబు బెయిల్ పై బయట ఉన్నారు.రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే మరోసారి స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసు బయటకు వచ్చింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న చంద్రకాంత్ షా అనే వ్యక్తి అప్రూవర్ గా మారుతాడని ఏసీబీ హైకోర్టుకు నివేదించింది. విచారణకు కోరుతూ ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ స్వీకరించిన కోర్టు విచారణను మార్చి 1కి వాయిదా వేసింది.దీంతో చంద్రబాబు కేసు అంశం మరోసారి వెలుగులోకి వచ్చింది.స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. దాదాపు 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కింది కోర్టు నుంచి పై కోర్టు వరకు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తన అరెస్టు అక్రమమని, కనీస నిబంధనలు పాటించలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. అత్యున్నత న్యాయస్థానంలో చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్ పై విచారణ పూర్తయింది. తీర్పు రిజర్వులో ఉంది. ఇంతలో ఏపీ హైకోర్టులో చంద్రబాబుకు బెయిల్ లభించింది. అయితే బెయిల్ ఇచ్చిన తీరును సవాల్ చేస్తూ ఏపీ సి ఐ డి సుప్రీంకోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సైతం విచారణ కొనసాగుతోంది.మరోవైపు ఈ కేసులో 31 వ నిందితుడిగా ఉన్న చంద్రకాంత్ షా అప్రూవర్ గా మారారని ఏపీ సీఐడీ చెబుతోంది. హైకోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబుకు ముడుపులు అందాయని.. ఈ మేరకు అప్రూవర్ చెబుతున్నారని.. అందుకే ఆయన బెయిల్ రద్దు చేయాలని ఏపీ సిఐడి కోరుతోంది. అయితే ఇప్పటికే ఇది రాజకీయ దురుద్దేశంతో కూడిన కేసు అని చంద్రబాబు తరపు న్యాయవాదులు న్యాయస్థానం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఈ కేసు విషయంలో హైకోర్టు ఆచితూచి అడుగులు వేస్తోంది. విచారణ ఎప్పటికప్పుడు వాయిదా పడుతోంది. తాజాగా హైకోర్టులో విచారణకు రాగా ఈ కేసును మార్చి ఒకటికి వాయిదా వేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది.

## సహకార రంగాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీ ప్రభుత్వం : చాడ వెంకటరెడ్డి




**రాజన్న సిరిసిల్ల :** దేశంలోని సహకార రంగాన్ని బీజేపీప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. సిరిసిల్ల పట్టణంలోని లహరి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల జిల్లా స్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. చారిత్రాత్మకమైన పోరాటాల ఫలితంగా మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ, లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదని, ఆందోళన సందర్భంగా చనిపోయిన 700 మంది రైతు కుటుంబాలకు పరిహారం అందించలేదని మండిపడ్డారు. మోసపూరితంగా వ్యవహరిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పనిచేసే కార్మికులకు గడ్డపార, పారలు, చేతి పనిముట్లు ప్రభుత్వమే ఇవ్వాలని, 15 రోజులకోసారి వేతనాలు చెల్లించాలని, చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.10లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బాలమల్లేశ్, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, కడారి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కడారి రాములు, జంగం అంజన్న, ఏఐటీయూసీ నాయకులు ఆధ్య వేణు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్నా బదిలీల పర్వం

-మొదటి పేజి తరువాయి

పోలీసు శాఖలో మరోసారి పెద్ద ఎత్తున బదిలీలు జరిగాయి. ఆదివారం 62 మంది డీఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ క్రమంలో డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీలందరికీ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. తాజా బదిలీలతో తెలంగాణలో ఇప్పటి వరకు 300 మంది డీఎస్పీలు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. డీఎస్పీలతో పాటుగా హైదరాబాద్‌లో పలువురు ఏసీపీలను సైతం బదిలీ చేసింది. ఈ మేరకు హెూంశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు బదిలీలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

## త్వరలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

-మొదటి పేజి తరువాయి

చేస్తామని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలతో ఇందిరమ్మ రాజ్యాన్ని సాకారం చేస్తామని పేర్కొన్నారు. ఇవాళ భద్రాచలం వచ్చిన భట్టి విక్రమార్క ఈ మేరకు ప్రకటన చేశారు.

## పెరుగుతున్న రేవంత్ గ్రాఫ్

**హైదరాబాద్ :** పదేళ్లు రాష్ట్రానికి నేనే సీఎంగా ఉంటా.. తర్వాత మరో పదేళ్లు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది. కేసీఆర్ ఇప్పుడే కూలుస్త అంటున్నడు.. రా.. చూసుకుందాం' అని టీవల సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా చెప్పారు. దీంతో ఇప్పుడు ఈ విషయం తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. ఏధైర్యంతో ఈ మాట అని ఉంటారని కొందరు విశ్లేషిస్తుండగా, ఇలా చెప్పడం ద్వారా ప్రతిపక్షానికి ఎంత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారన్న చర్చ కూడా జరుగుతోంది.వాస్తవానికి టీపీసీసీ అధ్యక్షుడు అయిన నాటి నుంచి తెలంగాణలో రేవంత్ గ్రాఫ్ పెరుగుతోంది. పీసీసీ పగ్గాలు చేపట్టిన మొదట్లో అసలైన కాంగ్రెస్ వాదులం అంటూ కోమటిరెడ్డి బ్రదర్స్, హనుమంతరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లాంటి వాళ్లు విభేదించినా తర్వాత అధిష్టానం జోక్యంతో సర్దుకుపోయారు. దీంతో క్రమంగా రేవంత్ పార్టీపై పట్టు సాధించారు. తర్వాత సమష్టిగా ఎన్నికలకు వెళ్లి పార్టీని అధికారంలోకి తెచ్చారు. దీంతో రేవంత్ గ్రాఫ్ మరింత పెరిగింది.రేవంత్ సీఎం కావడానికి కూడా ఆయనకు పెరిగిన ఇమేజే కారణం. భట్టి విక్రమార్క పోటీ పడినా అధిష్టానం రేవంత్‌వైపే మొగ్గు చూపింది. పార్టీని ఐక్యంగా నడపడంతోపాటు అధికారంలోకి తీసుకురావడంతో రేవంత్ పాత్రను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం సీఎంగా ప్రకటించింది. భట్టిని ఉప ముఖ్యమంత్రిగా ప్రకటించి అసంతృప్తి లేకుండా చేసిందిఇక రేవంత్ సర్కార్ గతంలో కాంగ్రెస్‌లా కాకుండా ఐక్యంగా, సమష్టిగా పాలన సాగిస్తోంది. ఏది చేసినా మంత్రివర్గ సహచరులతో చర్చించే సీఎం నిర్ణయాలు తీసుకుంటున్నారు. నా నిర్ణయం అనకుండా మా ప్రభుత్వం, మా నిర్ణయం అని రేవంత్ పదేపదే చెబుతున్నారు. దీంతో రేవంత్‌ను వ్యతిరేకించే వారు లేకుండా పోయారు. ఇప్పుడు ఇదే పదేళ్లు తానే సీఎం అనే ధైర్యం ఇచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు.పార్టీలో సీఎం పదవి ఆశించేవారు చాలా మంది ఉన్నారు. అయితే రేవంత్ ఎక్కడా వారికి అవకాశం ఇవ్వడం లేదు. కలిసి పనిచేస్తూ.. కలుపుకుపోతున్నారు. దీంతో అసమ్మతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నారు. సీఎం పదవిపై ఆశ ఉన్నవారు కూడా దానిని వదులుకుంటున్నారు. అందుకే రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు వార్నింగ్ ఇచ్చే క్రమంలో ఎవరూ నొచ్చుకోకుండా.. పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని గట్టిగా చెప్పగలిగారని అంచనా వేస్తున్నారు. ఇలా చెప్పడం ద్వారా తన ఆత్మవిశ్వాసాన్ని వెల్లడించడంతోపాటు ప్రభుత్వం పటిష్టంగా ఉందని సంకేతాలు కూడా ఇచ్చారు.

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ నుంచి పొగలు.. ఆందోళనకు గురైన ప్రయాణికులు



**నల్లగొండ :** విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బ్రేకులు పట్టేయడంతో నల్లగొండ జిల్లా తిప్పర్తి రైల్వేస్టేషన్‌లో అధికారులు రైలును నిలిపివేశారు. రైలు ఎందుకు ఆగిందో తెలియక ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే మరమ్మతులు చేయడంతో రైలు తిప్పర్తి స్టేషన్ నుంచి సికింద్రాబాద్ బయల్దేరింది. అయితే బ్రేకులు పట్టేయడంతో ఆ రాపిడికి వీల్స్ నుంచి పొగ వచ్చిందని తిప్పర్తి రైల్వే స్టేషన్ మాస్టర్ రాయుడు తెలిపారు.

## సంపాదకీయం

# రైతుల సమస్యలు పట్టని ప్రభుత్వం

అన్నదాతలు మరోసారి పోరుబాట పట్టారు. కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నారు. తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు దాదాపు 200కు పైగా రైతు సంఘాలు ఈనెల 13వ తేదీన ఢిల్లీలో తలపెట్టిన 'ఢిల్లీ చలో' మార్చ్‌తో పాటు భారత్ బంద్‌కి కూడా పిలుపునిచ్చాయి. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా అధికారులు సరిహద్దుల్లో అధిక బలగాలతో మోహరించారు. కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా చెప్పుకుంటున్నా ఇంత వరకు చిత్తశుద్ధితో అటు వైపుగా అడుగులు పడలేదు. ఇకనైనా ప్రభుత్వం రైతుల పట్ల తమ బాధ్యతను నెరవేర్చాలి. ఢిల్లీలో రైతులు సకల సంసిద్ధతతో, వేలాది ట్రాక్టర్లతో కదం తొక్కుతూ ముందుకు సాగుతున్నారు. వారిని నిలువరించేందుకు గతంలో భంగపడ్డ బీజేపీ ప్రభుత్వం... సిమెంట్ దిమ్మెలతో,ఇనుప కంచెలతో అనేక చోట్ల బారికేడ్లు నిర్మించింది. వాహనాలు రాకుండా కందకాలు తవ్వింది. ఇనుప చువ్వలు రోడ్డుపై నాటింది. ఇంటర్నెట్‌ను బంద్ చేసింది. 144 సెక్షన్‌ను నెల రోజులపాటు విధించింది. లాఠీ చార్జీలతో, వాటర్ క్యాన్లతో, భాష్ప వాయు గోళాలతో, రబ్బర్ బుల్లెట్లతో, డ్రోన్‌ల టెక్నాలజీతో, అధునాతన సాంకేతిక ఆయుధాలతో ఢిల్లీలోకి వారి ప్రవేశాన్ని అడ్డుకోవడానికి అలుపు లేకుండా శ్రమిస్తున్నాయి. పంజాబ్, హర్యానా నలుమూలల నుంచి రైతులు ఢిల్లీ నగర ప్రవేశానికి తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఇప్పటికే అనేక చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. 2020-21లో ఢిల్లీలో కనపడిన దృశ్యాలే మళ్ళీ పునరావతమవుతున్నాయి. పంటకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు యధాతదంగా అమలు చేయడం, రైతు రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయడం, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పింఛను మంజూరు చేయటం. లఖింపూర్ బాధితులకు న్యాయం చేయడం, రైతులపై కేసులు ఉపసంహరణ చేయడం వంటివి రైతుల కనీస న్యాయమైన డిమాండ్లు. కానీ కేంద్రం వీటిని నేరవేర్చకపోగా, రైతులకు సంఘ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాదులు, ఖలిస్తాన్ ఏజెంట్లు అన్నారు. చివరకు ఈ ఉద్యమ పోరాటంలో 700 మంది రైతులు చనిపోయారు. దీంతో మోదీ ప్రభుత్వం రైతుల ఉద్యమానికి తల వంచి ఆ 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు భారత ప్రధాని పార్లమెంట్ నిండు సభలో ప్రకటించారు. రైతులకు ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెప్పారు. రైతు డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చాడు. కానీ ఇప్పటికీ నెరవేర్చలేదు. ఇప్పుడు రైతు సంఘాల నాయకులను చర్చకు పిలిచి కేంద్రంలో సీనియర్ మంత్రులు మాట్లాడుతూ ఉండగానే మరోవైపు రైతులపై ఈ దమనకాండ కొనసాగుతూనే ఉంది. రైతు ఓట్లతో గెలిచి వారినే శత్రువుగా చూస్తారా? బ్యాంకులను దోచి విదేశాలకు పారిపోయిన గుజరాతీ నేరస్తుల ముఠాకు రుణాలను మాఫీ చేస్తే లేని కష్టం, రైతుల రుణాలకు మాఫీ చేస్తేనే వచ్చిందా? ప్రతి ఏటా రుణ భారంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతు వ్యధలను తీర్చలేరా? కౌలు రైతుల సమస్యలు పరిష్కరించరా? భూసంస్కరణలు, వ్యవసాయ భూమి అమ్మకాన్ని క్రమబద్ధీకరించడం, పొలాలకు నీటి వసతి కల్పించడం, వ్యవసాయ భూమిని కార్పొరేట్లకు అమ్మకుండా నిషేధించడం, పంటల బీమా, గ్రామీణ మౌలిక సదుపాయాలు కల్పించడం. రైతులకు నాలుగు శాతం సరళ వడ్డీతో రైతులకు అందించడం వంటి అనేక సిఫార్సులు కూడా స్వామినాథన్ కమిషన్ చేసింది. వీటిలో ఏ ఒక్కటీ ఈ పదేళ్ళలో మోదీ ప్రభుత్వం అమలు చేయలేకపోయింది. ఇక ప్రభుత్వం ఉండి ఎందుకు? ఇంత తిరుగులేని మెజారిటీ ఉండి ఏం సాధించినట్లు? రేపు 400 సీట్లు సాధించి ఇంతకన్నా ఏమి ఉద్ధరిస్తారు? ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతు సమస్యలను శాశ్వితంగా పరిష్కరించాలి. ఈ దేశ ప్రజలు విజ్ఞత గల వారు సమయం వచ్చినప్పుడు సరైన నిర్ణయం తీసుకుంటారు. దేశంలో ప్రధాన మీడియా కూడా రైతు సమస్యలను గాలికి వదిలేసి మౌనం పాటిస్తున్నాయి. పైగా ప్రభుత్వానికి భజన చేస్తుంది. మిమ్మల్ని భవిష్యత్ చరిత్ర క్షమించదు.

# అలుపెరుగని పోరాట యోధుడు

నరెడ్ల శ్రీనివాస్ అంటే తెలియక పోవచ్చు కాని, లోక్ సత్తా శ్రీనివాస్ అనగానే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. చాలా మంది ఆయనను లోక్ సత్తా శ్రీనివాస్ అనే పిలిచేవారు. సామాజిక న్యాయం, ఉద్యమాలకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచారు. ఉత్తర తెలంగాణలో గత ఆ నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన సామాజిక ఉద్యమా లతో ఆయన భాగస్వామ్యం లేని ఉద్యమమే లేదంటే అతిశయోక్తి కాదు. లోక్ సత్తా ఉద్యమ సంస్థతో గత పాతికేళ్లుగా ఆయనకు విడదీయరాని సంబంధం ఉంది. లోక్ సత్తా అంటే శ్రీనివాస్. శ్రీనివాస్ అంటే లోక్ సత్తా అని పేరెన్నిక గన్నారు. అవినీతి, అన్యాయాలు అక్రమాలపై నిరంతరమైన పోరాటాలు చేశారు. ఎన్నో విజయాలు సాధించారు. కరీంనగర్ లో ఉన్న అన్ని ఉద్యమ వేదికలు ఆయనవే. గత సామాజిక ఉద్యమా లతో ఆయనకు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. ఆయన ప్రతి ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించారు. వాస్తవానికి ఉద్యమాలను నిర్మించారంటే సమంజసంగా ఉంటుంది. ఉద్యమాల నిర్వహణలో అలుపెరగక, ఏనాడూ రాజీ పడక, మొక్కవోని ధైర్యంతో, చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో, అకుంఠిత కార్యదీక్ష తో, అంకిత భావంతో, అన్నింటినీ మించి చిత్తశుద్ధితో, ఉద్యమాలలో మమేకమైన పోరాట యోధుడు.

1955లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో నిరుపేద కుటుంబంలో నరెడ్ల శ్రీనివాస్ జన్మించిన శ్రీనివాస్... యూనియన్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ మీద కొంత కాలంగా రాష్ట్రం విడిచి వెళ్ళిన సందర్భంలోనూ, ఏనాడూ ఉద్యమ కార్యా చరణను ఆయన వదిలి పెట్టలేదు. వినియోగదారుల మండలి తరపున వందలాది కేసులు వేసి హక్కులను పరిరక్షించేందుకు కృషి చేశారు. అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించడం లో కృషి చేసిన వారిని సన్మానించి ప్రోత్స హించేవారు. పాలకుల తప్పులను, ప్రభుత్వ పాలసీల్లోని లోపాలను ఎత్తి చూపడంలో, ప్రజా సమస్యలతో పాటు,



సామాన్య బాధితుల న్యాయం కోసం పోరాడ డంలో ఆయన వ్యక్తిత్వం అనన్య సామాన్యం. ఉమ్మడి రాష్ట్ర వినియోగ దారుల మండలి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందరికీ అందు బాటులో ఉండేలా కిరాయి ఇల్లు వేదికగా, కరీంనగర్ వినియోగ దారుల మండలి నిర్వాహక బాధ్యునిగా, వేలాది కేసులను ఆయన పరిష్కరించారు. అన్యా యానికి గురైన వారు తమకు న్యాయం తప్పక జరుగుతుందని నమ్మకంతో, లోక్ సత్తా ఆఫీసును వెతుక్కుంటూ వచ్చేవారు. వారి సమస్య పరిష్కారం అయ్యే దాకా సలహాలు సూచనలు అందించ డమే కాక, వెంట ఉండి సహకరించే వారు.

హుజురాబాదులో జన్మించిన 69ఏళ్ళ శ్రీనివాస్... విద్యార్థి జీవితం లోనే ప్రగతిశీల భావాలు కలిగి, ఆనాటి పోరాట, విప్లవ యోధుల సాహచర్యంతో ఎదిగారు. 1970వ దశక ప్రారంభంలో మిత్రులతో కలిసి హుజురాబాద్ లో సాహితీ సంస్థ స్థాపనకు చొరవ చూపి, మహాకవి శ్రీశ్రీని ఆహ్వానించి, హుజురాబాద్ లో సమావేశాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి, కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగంలో చేరారు. ప్రగతి శీల, భావజాల పరిధిని విస్తృత పరుచుకుని, తన లాంటి భావాలున్న వారితో జత కట్టారు. ఒకనాడు జర్నలిస్టులకు వేదికగా, ఎందరో జర్నలిస్టులను తయారు చేసి, జర్నలిస్టుల తయారీ కర్మాగారంగా విలసిల్లిన, విజయ కుమార్ సంపాదకత్వంలో వెలువరించిన 'జీవగడ్డ పత్రికలో వారం వారం 'పెన్నుపోటు' పేర కాలమిస్టు గా పని చేశారు. ఆకాలంలో జీవగడ్డలో పని చేసిన అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, ఆనాడు జిల్లాలో విధులు నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్టు మిత్రులు దేవులపల్లి అమర్, దామెర్ల సాయిబాబా, ఎస్. కే.జకీర్ తదితరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు. కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగ దారుల పరిరక్షణ చట్టం కింద, రశీదో, బిల్లో, ఏ చిన్న ఆధారం తోనైనా సరే, ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోస పోయిన వినియోగ దారులకు లక్షలాది రూపాయల నష్ట పరిహారాలు వచ్చేలా కృషి చేశారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని మరొక ఆయుధంగా చేసుకుని సామాన్యు లకు అండగా నిలిచారు. ఈ చట్టం కింద భూ కబ్జాలు, గ్రానైట్ రాళ్ళ సంభకోణాల లాంటివి బహిర్గత పరిచి, ప్రభుత్వానికి కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చారు. లోక్ సత్తా బాధ్యునిగా, జయప్రకాష్ నారాయణను కరీంనగర్ పలు మార్లు రప్పించి, చిత్తశుద్ధితో పని చేశారు. సమాజంలోని అవినీతి అక్రమాలపై అలుపెరుగని, అవిశ్రాం త పోరాటం చేసి, ఆశయ సాధనకు కృషి చేసిన పోరాట యోధుడు, నరెడ్ల చివరికి కరోనా మహమ్మారి తోనూ పోరాటం చేసి, ఓటమి పాలై, పోరాట యోధుని గానే 2021 ఫిబ్రవరి 15న తనువు చాలించారు. ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తి దాయకం అయిందనేది వాస్తవం.

# తెలంగాణ బిల్లు ఆమోద నేపథ్యం

2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్ట బోతున్నారని ఉదయాన్నే ఎంపీలకు, మీడియాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచే పార్లమెంటు ఆవరణ ఉత్కంఠ భరితంగా మారింది. తెలంగాణ ఏర్పాటు అంశం క్షణ క్షణానికి టెన్షన్ పెంచుతోంది. నిముష నిమిషానికీ ఆందోళన అధికం అవుతోంది. ఊహించని ఒక మలుపు తిరుగుతోంది. తెలంగాణ ప్రాంత ఎంపీలు ఆ రోజు తాడో పేడో తేల్చుకోవాలని, ఎలాగైనా తెలంగాణను సాధించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఎలాగైనా అడ్డుకుంటామని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంపీలంతా అప్పటికే పలు వేదికల ద్వారా ప్రకటించు కున్నారు. ఉత్కంఠ వాతావరణంలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైంది.కేంద్ర మంత్రులుగా ఉన్న చిరంజీవి, పురంధేశ్వరి, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిలతో పాటు ఎంపీలు కనుమూరి బాపిరాజు, హర్షకుమార్ తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి తమ నిరసన తెలిపారు. తప్పని స్థితిలో స్పీకర్ మీరాకుమార్ సభను 12 గంటలకు వాయిదా వేశారు. ఈలోగా ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌తో కేంద్ర మంత్రి కావూరు సాంబశివరావు చర్చలు జరిపారు.

అప్పటికే తెలంగాణ బిల్లుకు బీజేపీ పలు సవరణలను ప్రతిపాదించింది. అయితే, అవి రాజకీయ లబ్ధి కోసం చేసిన సవరణలని, వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన పనిలేదని హెూం శాఖ సహాయ మంత్రి ఆర్పీ సింగ్ విలేకరులతో అన్నారు. తెలంగాణ బిల్లు నిలిచి పోతుందనే భావన అప్పటికి ప్రబలమవుతోంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యుపీఏ 2 ప్రభుత్వానికి అవే ఆఖరి పార్లమెంటు సమావేశాలు. ఆ సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగిసి పోనున్నాయి. లోక్‌సభ లోను, ఆ తర్వాత రాజ్యసభ లోనూ తెలంగాణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది.తెలంగాణ బిల్లును సభలో ప్రవేశపెట్టాలంటే.. నిబంధనల ప్రకారం దాని కంటే ముందు ఆంధ్రా ఎంపీలు ప్రభుత్వంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ పరిష్కరించాల్సి ఉంటుంది.తెలంగాణ విషయంలో అప్పటి వరకూ ప్రభుత్వం వ్యవహరించిన తీరు, ఆ రోజు సభలో జరుగుతున్న పరిణామాలను గమనించిన లాల్ కృష్ణ అద్వానీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయం లోనే ఉండి పోయారు.

ఆరోజు సభ వాతావరణాన్ని బట్టి తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని అద్వానీ భావించారని అందరూ అనుకున్నారు. 15వ లోక్‌సభకు అవే చివరి సమావేశాలు, అవీ మూడు రోజుల్లో ముగిసి పోనున్న సమయంలో రాష్ట్ర విభజన వంటి బిల్లుల్ని లోక్‌సభ ఆమోదించదని అద్వానీ అభిప్రాయ పడడం అత్యంత సహజం. అయితే తనను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సుష్మా స్వరాజ్ 'ఎవరేమనుకున్నా సరే.. నేను తెలంగాణకు మద్దతు ఇస్తాను' అని ఆమె హామీ ఇచ్చారు.అయితే, 'మీ కమల్‌నాథ్ (పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి) అటూ.. ఇటూగా ఉన్నారు. చూసుకోండి' అని ఆమె ఎంపీ లకు తెలిపిన సందర్భంలో.. జైపాల్ రెడ్డిని వెంటబెట్టుకుని వారు స్పీకర్ కార్యాలయానికి వెళ్లగా, అక్కడికి సుష్మా స్వరాజ్‌ను కూడా పిలిపించారు. తెలంగాణ ఏర్పాటుపై మీకు చిత్తశుద్ధి లేదంటే మీకు చిత్తశుద్ధి లేదంటూ ఇరువర్గాలు పరస్పరం ఆరోపించు కున్నాయి. సుష్మా స్వరాజ్ మాత్రం . 'మీరు బిల్లు పెట్టండి. మేం సహకరిస్తాం' అని స్పష్టంగా చెప్పారు. దీంతో జైపాల్ రెడ్డి స్పందిస్తూ.. స్పీకర్ స్థానానికి ముందు భాగంలో ఎంపీలు నిలబడి ఆందోళనలు చేస్తుంటే తెలంగాణ బిల్లును ఎలా ఆమోదిస్తారు? (నిబంధనలు అంగీకరిస్తాయా?) అని అడిగారు. ఎందుకంటే.. తెలంగాణ బిల్లు ఆమోదానికి సభలో మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరం. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ..367-3 నిబంధన ప్రకారం డివిజన్ లేకుండా "హెడ్ కౌంట్"తో బిల్లును ఆమోదించ వచ్చని చెప్పగా స్పీకర్ పాత రికార్డులను పరిశీలించారు.

సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని తేల్చి చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ హెడ్ కౌంట్ పద్ధతికి ఒప్పుకునే అవకాశం ఉంది. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హెూం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు". నిజానికి అప్పటికి బీజేపీలో తెలంగాణ ఏర్పాటును అంతర్గతంగా వ్యతిరేకిస్తున్న వర్గం కూడా ఉంది. అయితే, నిజానికి బిల్లును పెట్టడానికంటే ముందే సోనియాగాంధీ... ప్రధాని మన్మోహన్ నివాసంలో అద్వానీ, సుష్మా స్వరాజ్‌లను లంచ్‌కు పిలిచి, తెలంగాణకు సహకరించాలని కోరారు. సుష్మా స్వరాజ్ పలుమార్లు పార్లమెంటు లోపల, బయట తెలంగాణకు మద్దతు ఇస్తామని హామీలు ఇచ్చారు. ఆ హామీలకు కట్టుబడి ఉండాలని, మాట తప్పకూడదన్న ఒకే ఒక విచక్షణతో తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో ఆమె కీలకపాత్ర పోషించారు.

లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హెూదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హెూం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే కావడం గమనార్హం.బిల్లుపై ఓటింగ్ జరిగేప్పుడు హెడ్ కౌంట్ పద్ధతిని పాటించాలని స్పీకరే నిర్ణయం తీసుకున్నారని, దాన్ని తాము అంగీకరించామని బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ వివరించారు. అలా ఈ క్రమంలో 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది.తెలంగాణ బిల్లు ఆమోదం కోసం సంపూర్ణ మద్దతును ఇస్తామని హామీ ఇచ్చి, ఆచరించి ఆమోదం పొందింప చేసినందుకే సుష్మా స్వరాజ్ ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు.

# చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తలు

ఫిబ్రవరి నెలకు, సైన్స్ ప్రేమికులకు ఒక అవినాభావ సంబంధం ఉంది. ఎందుకంటే థామస్ అల్వా ఎడిసన్, డార్విన్, గెలిలియో, కోపర్ని కస్ వంటి ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ నెలలోనే జన్మించారు. ప్రముఖ ఖగోళ శాస్తవేత్త బ్రూనోని ఆనాటి మతోన్మాదులు దారుణంగా హత్య చేసింది ఈ నెలలోనే. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కూడా ఫిబ్రవరి 28న జరుపుతారు. జనవిజ్ఞాన వేదిక వంటి సైన్స్ ప్రచార సంస్థ సైన్స్ దినోత్సవం రోజునే ఏర్పడింది. అందుకే సైన్స్ ప్రచారకులు ఈ నెలంతా సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.వివిధ మతాలకు చెందిన మత ప్రవక్తలు తాము నమ్మిన విషయాలని ఆయా మత గ్రంధాలలో ప్రస్తావించారు. వీటికి ఎక్కువగా వారి వ్యక్తిగత అనుభవాలని జోడించారు. తమ అనుభవాలను ప్రజలకు బోధించారు. ఇందులో నైతిక విలువలు కూడా ఉన్నాయి. మత బోధకుల చెప్పే ప్రవచనాలు వ్యక్తిగత నమ్మకం పైనే ఆధారపడి ఉంటాయి. మధ్యయుగం వరకు సైన్స్ పరిశోధనలు ఎక్కువగా సిద్ధాంతాలకు, ప్రతిపాదనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. జాన్ గూటెన్ బర్గ్ ముద్రణా యంత్రం కనుగొనడంతో సామాన్యులకు కూడా పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. 15వ శతాబ్దంలో పలువురు ఖగోళ శాస్త్రవేత్తలు పరిశోధించి విశ్వరహస్యాలని ఛేదించారు. వీరిలో కోపర్ని కస్, గెలిలియో, బ్రూనో అగ్రగణ్యులు.

సూర్యకేంద్ర సిద్ధాంతాల నమూనాలను, సిద్ధాంతాలను కోపర్ని కస్ కంటే ఎన్నో వందల ఏండ్లకు మునుపే ఆర్యభట్టు, ఒమర్ ఖయ్యాంలు ప్రతిపాదించారు. కాని, గ్రహాల కదలికలు ఆధారంగా గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని మొట్టమొదట నిరూపించింది ఇతనే. భూమి తన అక్షంపైనే తిరుగుతుందని అందువల్లే రాత్రి పగలూ యేర్పడుతున్నాయని తెలిపాడు. భూభ్రమణ, పరిభ్రమణాల వల్లే శీతోష్ణ స్థితులు, ఋతువులు మారుతున్నాయని గ్రహించాడు. ఈ విషయాలన్నీ వాస్తవాలే అయినా వాటిని బయట పెట్టడానికి కోపర్నికస్‌కు ధైర్యం చాలలేదు. ఆనాటి మత గురువులకు అటు పాలకుల్లో, ఇటు ప్రజల్లో మంచి పలుకుబడి ఉండేది. మత గ్రంధాలలో ఉన్న భావనలకు విరుద్ధంగా ఏ శాస్త్రవేత్తయినా అభిప్రాయాలు వ్యక్తం చేస్తే వారికి కఠిన శిక్షలు విధించేవారు.

ఈ కారణం చేత కోపర్ని కస్ వంటి శాస్త్రవేత్తలు తమ పరిశోధనలని బహిర్గతం చేయడానికి భయపడ్డారు. అయితే కోపర్ని కస్ ప్రతిపాదనలని గెలిలియో మరింత ముందుకు తీసుకెళ్లారు. ఎన్నో విశ్వ రహస్యాలను గెలీలియో ఛేదించగలిగాడు. బృహస్పతి గ్రహానికి ఉన్న ఉపగ్రహాలను ఆయన చూడగలిగాడు. గెలీలియో అప్పుడే కనుగొన్న టెలిస్కోపు ద్వారా శనిగ్రహ ఉపగ్రహాలను ప్రజలకు చూపించి నికోలస్ కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ధ్రువీకరించారు. మన పాలపుంతలో కోట్లాది నక్షత్రాలు ఉన్నాయని ఊహించి చెప్పగలిగాడు. ఈ టెలిస్కోప్‌ను ఉపయోగించి సేకరించిన సమాచారాన్ని బట్టి కోపర్నికస్ సూర్య కేంద్రక సిద్ధాంతంను బలపరిచాడు. క్రీ.శ 1616లో గెలీలియో విశ్వానికి సూర్యుడే కేంద్రమని సూర్యుని చుట్టే భూమి తిరుగుతుందని నిర్ద్వంద్వంగా ప్రకటించాడు. ఫలితంగా ఆయన క్రైస్తవ మత పెద్దల ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించారు. బ్రూనో ఒకడుగు ముందుకు వేసి సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని బహిరంగంగా బలపరిచి ప్రచారం చేశాడు. ఆనాటి మత పెద్దలు ఆయనపై మరింత ఆగ్రహం వ్యక్తంచేశారు. చివరికి బ్రూనోని సజీవ దహనం చేశారు. కోపర్ని కస్, గెలిలియో, బ్రూనో చేసిన పరిశోధనలు చరిత్ర గమనాన్ని మార్చాయి. ప్రజల ఆలోచనలలో కూడా క్రమంగా మార్పు వచ్చింది. ఫలితంగా సైన్స్ పరిశోధనలకు మరింత ఊతం లభించింది. మతవాదులు కూడా తమ ఉనికిని కాపాడుకోవడానికి తాము నమ్మిన సిద్ధాంతాలకు కొత్త భాష్యాల్ని వెతుక్కోవాల్సి వచ్చింది. వారు తమ మత ప్రచారంలో భాగంగా మానవ సేవ అనే భావనను ప్రవేశపెట్టారు. శాస్త్రవేత్తలకు మరింత ప్రోత్సాహం లభించింది.

# బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**వాస్తవ నేస్తం,వైరా:** బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వేంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని 104వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపుడి కళానిలయం వైద్య శిబిరం ద్వారా గత 104 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. వైరా స్వాగత్ ఐ కేర్ వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు పెద్దప్రోలు మాధురి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు



గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, కోట ప్రేమ్ కుమార్, పుప్పాల నాగరాజు, పాసంగులపాటి చలపతిరావు, మాదినేని ఉదయ్, తాటి కృష్ణకుమారి, రేగళ్ళ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## చెరువులు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవు తున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసలు ఏర్పర్చడంవలన బుగర్భజలాలు అవిరావుతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీనగర్ డివిజన్ లోని ముళ్లకత్వ చెరువును నేడు పరిశీలించడం జరిగింది. అక్కడి చెరువు యొక్క నాలను, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో మట్టితో పూడ్చి రేకుల షెడ్లు వేసి కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది, ఆ యొక్క అధికారిని రేపటిలోపు సమగ్రమైన రిపోర్ట్ అందించాలని సూచించారు. కబ్జాల్లో వున్నా ఎలాంటి వారినైనా నిర్దాక్షిణ్యంగా కలిచేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, గోపాల్ రెడ్డి చున్ను భాయ్,నయీమ్ మొహమ్మద్, సచిన్, మోసిన్, నరేష్, టీంకు, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, కల్పనా, రేష్మ పాల్గొన్నారు.

## అయ్యప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా శబరిమల లోని హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామిని ఆదివారం సాయం సంధ్యా వేళ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, దొడ్ల వెంకటేష్ గౌడ్, తూము శ్రవణ్ కుమార్, నాయినేని తులసిరావు, గోనె శ్రీనివాస్రావు తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం



**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని కొత్తపల్లి క్యాంపులోని నిజాం సాగర్ డీ 27 డిస్ట్రిబ్యూటర్ కెనాల్ పూడిక పనులను బాన్సువాడ నియోజకవర్గా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగుల రవీందర్ రెడ్డి సహకారంతొ పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్బంగా సాగర్ ఆయకట్టు ఉమ్మడి కోటగిరి,పోతంగల్ మండలల రైతులు ఆయనకి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ సెక్రెటరి కొండారెడ్డి, రమనరెడ్డి,కోర్ర జైపాల్,కే రవి,కోటిరెడ్డి,అట్ల సుబ్బారెడ్డి,నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, పాపిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నరు.

## లారీ, రెండు కార్లు ఢీ..డీఎస్పీకి గాయాలు



**వాస్తవ నేస్తం,వైరా:** సాయి బాబా గుడి దగ్గర సబ్ స్టేషన్ సమీపంలో దగ్గర కారులో ప్రయాణిస్తున్న టీఎస్ స్పెషల్ కమాండెంట్ డి.ఎస్.పి శ్రీనివాసరావు తో పాటు మరో వ్యక్తికి గాయాలు అయ్యాయి. ఖమ్మం వైపు నుంచి వెళ్తున్న కారు తల్లాడ వైపు నుంచి వస్తున్న కారును ఢీ కొట్టింది. వేగంతో ముందు నుంచి వస్తున్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదంలో సత్తుపల్లి గంగారం స్పెషల్ బెటాలియన్ లో డీఎస్పీగా పని చేస్తున్న శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. మరో కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి గాయాలవటంతో అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటన స్థలానికి వైరా ఎస్సై చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు గాయపడ్డ వ్యక్తులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు దీంతో తృటిలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు ప్రమాద సంఘటనపై ఎస్సై భాగ్యరాజ్ కేసు నమోదు చేశారు.

# విజయ సంకల్ప బస్సు యాత్ర సన్నాహక సమావేశం

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి: జిల్లా కేంద్రంలోని** బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 వ తేదీన సంగారెడ్డి పట్టణానికి విచ్చేయుచున్న విజయ సంకల్ప బస్సు యాత్రను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు మాట్లాడుతూ.. బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప బస్సు యాత్ర ఈ నెల 24వ తేదీన మన కౌలంపేట గ్రామం గుండా ఏంట్రీ ఐయ్యి కంది మండల్ మీదుగా సంగారెడ్డి ఐబీ మీదుగా ఓల్డ్ బస్టాండ్ నుండి నర్సాపూర్ వెళ్తుందని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేయాలని, అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ద్వారక రవి,జిల్లా కార్యదర్శి మురళీధర్ రెడ్డి, కౌన్సిలర్స్ కసిని వాసు, మందుల నాగరాజ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల పవన్, జనరల్ సెక్రటరీ రాకేష్ ఠాకూర్, %ంఎ% మోర్చా అధ్యక్షులు యశ్వంత్, మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ మీనాగౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్ గుర్రం, బీజేపీ



ఏం.శ్రీనివాస్, బొట్టు వెంకన్న, నర్సింలు, లింగమూర్తి, తిరుమల్, బొంగుల కవిత, పిట్టలరమేష్, రామకృష్ణ, గురునాథ్, ఎన్ సాయి కిరణ్, అనిల్, చిన్న, వెంకట్, గుణాకర్,తాలెల్మ రాము, సోమశంకర్ పాల్గొన్నారు.

# లే అవుట్ పనులు నిలిపివేత

**కొత్త లేఅవుట్ రద్దుకు నోటీసులు..**

**హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారుల విచారణ**

**కుంట్లూర్ చిన్న చెరువు శిఖం పరిశీలన**

**రికార్డులకెక్కని రిజిస్టర్డ్ భూములపై ఆరా**

**చర్చనీయాంశంగా ధరణి గోల్‌మాల్**

**అబ్దుల్లాపూర్‌మెట్ :** హయత్‌నగర్‌కు సమీపంలోని కుంట్లూర్‌లో ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని డబుల్ రిజిస్ట్రేషన్లతో ఆగమేఘాల మీద ఏర్పాటు చేస్తున్న కొత్త లేఅవుట్ అభివృద్ధి పనులను రెవెన్యూ అధికారులు నిలిపేశారు. ఏసీబీ దాడుల్లో వందల కోట్ల ఆస్తులతో పట్టుబడిన శివబాలకృష్ణ గత ఏడాది హెచ్ఎండీఏ నుంచి బదిలీ అయిన సమయంలోనే కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఈ లేఅవుట్ ముసాయిదాకు అనుమతించిన విషయమై హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు ఆరా తీశారు. వెంటనే విచారణ జరిపి సంబంధిత డెవలపర్‌కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. ధరణి లోపాలు సామాన్యుడి గొంతు కోస్తున్నాయని, దశాబ్దాల పాటు రిజిస్టేషన్ కార్యాలయాల్లో జరిగిన ప్లాట్ల రిజిస్టేషన్లను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం రెవెన్యూ రికార్డుల ఆధారంగా ధరణి ఫోర్టల్ అప్‌డేట్ చేయడంతో చాలామంది ఇళ్ల ప్లాట్ల యజమానులు అన్యాయమైపోతున్నారని 'ధరణితో గోల్‌మాల్' శీర్షికతో శనివారం ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. 40 ఏళ్ల క్రితం లేఅవుట్ చేసి విక్రయించిన ప్లాట్లను ధరణి పోర్టల్‌ను అడ్డుగా పెట్టుకొని తిరిగి భూ యజమాని కబ్జా చేయడం, మరో మాజీ ఎమ్మెల్యే కొనుగోలు చేయడం, ఆ వెంటనే హెచ్ఎండీఏ అనుమతులిచ్చిన అంశాలన్నీ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారాయి. జిల్లా



ఉన్నత అధికారుల ఆదేశాలతో శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ ఆర్ఐ నిజాముద్దీన్ కుంట్లూర్‌లోని చిన్న చెరువు శిఖం పట్టా, చెరువు శిఖం భూములను పరిశీలించారు. లేఅవుట్ పనులను నిలిపివేయించారు. శిఖం పట్టా, చెరువు శిఖం భూముల రికార్డులను పరిశీలించారు. అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి నివేదికను అందించాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది. ధరణి పోర్టల్ ఆధారంగా జరిగిన రిజిస్ట్రేషన్లను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. కుంట్లూర్, పసుమాముల, తట్టిఅన్నారం, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారంలో, పెద్దఅంబర్‌పేట్, పిగ్లీపూర్ తదితర గ్రామాల్లో పెద్ద సంఖ్యలో డబుల్ లేఅవుట్లు అయ్యాయి. వాటన్నింటిపైనా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ?పాత లేఅవుట్‌లోనే కొత్తగా 8.05 ఎకరాల్లో డ్రాఫ్ట్ లేఅవుట్ అనుమతులు నెల రోజుల్లోనే పొందడం హెచ్ఎండీఏ అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వివాదస్పదమైన భూమిలో లేఅవుట్ అనుమతులు ఎలా వచ్చాయనే దానిపై ప్రభుత్వం సీరియస్ అయినట్లు సమాచారం. హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు సంబంధిత ఫైల్‌ను, పొందుపరిచిన పత్రాలను తెప్పించుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేశారు. డెవలపర్‌కు డ్రాఫ్ట్ లేఅవుట్‌ను రద్దు చేయడానికి షోకాజ్ నోటీసును జారీ చేసినట్లు తెలిపింది. గతంలో ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు జరిగిన తర్వాత పార్ట్ బీ ఏవిధంగా అనుమతులిచ్చారని ఈ సందర్భంగా సంబంధిత తహశీల్దార్‌ను ప్రశ్నించిన్నట్లు తెలిసింది. హెచ్ఎండీఏ డైరెక్టర్ హోదాలో ఉన్న శివబాలకృష్ణ బదిలీ జరిగిన రోజు అనుమతులు ఇవ్వడం కోసం కిందిస్థాయి అధికారులు ఆగమేఘాల మీద ఫైల్‌ను పంపినట్లు గుర్తించారు. షోకాజ్ నోటీసు అనంతరం డ్రాఫ్ట్ లేఅవుట్‌ను రద్దు చేస్తామని 'ఆంధ్రజ్యోతి'కి హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు తెలిపారు.

**తప్పుడు రికార్డులతో రిజిస్ట్రేషన్‌కు వస్తే క్రిమినల్ చర్యలు**

గతంలో లేఅవుట్ అయి భూ రికార్డులో తొలగించని భూములకు ధరణిలో రిజిస్టేషన్లు చేసేది లేదని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్‌దత్తు తెలిపారు. తప్పుడు రికార్డులతో పట్టాదారు పాసు పుస్తకాలు, ధరణి రిజిస్టేషన్‌లు చేయించుకోవాలనుకునే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తామమని స్పష్టం చేశారు.

## హనుమాపురం సబ్ స్టేషన్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

**యాదాద్రి భువనగిరి :** జిల్లాలోని భువనగిరి మండలం హనుమాపురం సబ్ స్టేషన్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పోలీసుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇందుకు భువనగిరి 1, ఆలేరు 1 ఫైర్ ఇంజన్లను ఉపయోగించి దాదాపు రెండు గంటలు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. షార్ట్ సర్క్యూట్ తోనే ఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## బయ్యారంలో దొంగల బీభత్సం.. ఏటీఎం కొల్లగొట్టి రూ.29 లక్షలు చోరీ

మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం లో దొంగలు బీభత్సం సృష్టించారు. బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో శనివారం అర్ధరాత్రి దొంగలుచోరీకి పాల్పడ్డారు. ఏటీఎం పగులగొట్టి 29 లక్షల రూపాయల నగదును అపహరించినట్లు తెలుస్తున్నది. ఉదయం ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకుసుకు వచ్చిన వారు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని సీఐ రవికుమార్, ఎస్ఐ ఉపేందర్ పరిశీలించారు. అనంతరం సీసీ పుటేజీని పరిశీలించారు. బ్లాక్ కారులో వచ్చిన ఆరుగురు నిందితులు గ్యాస్ కట్టర్ ఉపయోగించి చోరీకి

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



## జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన సొక్కన్న గత మూడు నెలల నుండి మద్యం బానిసై జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి తన ఇంటి ముందరగాల వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య గంగవ్వ, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దిగంబర్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



**వాస్తవ నేస్తం,ముధోల్:** అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకున్నట్లు భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. భైంసా పట్టణం నుండి మరో ప్రాంతానికి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న క్రమంలో వాటిని స్వాధీనం చేసుకొని సంబంధిత రెవిన్యూ అధికారులకు అప్పజెప్పనున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మనవత్మం చాటిన స్మైల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**వాస్తవ నేస్తం భీంపూర్:** ఆదిలాబాద్ గత రెండు రోజుల క్రితం చందా బైపాస్ దగ్గర ఏక్సిడెంట్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా రూరల్ ఎస్సై ముజహీద్ స్మైల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ లకు సమాచారం అందించగా ఆదివారం రిమ్స్ మార్చురీ కి వెళ్లి మృత దేహాన్ని పిట్టల వాడ స్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్మైల్ సొసైటీ ప్రతినిధులు బురే సురేష్, విశాల్, రమేష్ రెడ్డి, నజీర్ ఖాన్, బాలాజీ సిందే, అజయ్ తదతరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి**




**వాస్తవ నేస్తం,అనంతగిరి:** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్త గోల్ తండా, పాత గోల్ తండా, మీట్య తండా, కొత్తగూడెం, చనుపల్లి, కిష్టపురం, పాలరం తండా గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా రెండు కోట్ల 80 లక్షల ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, ముత్తినేని కోటేశ్వరావు, వేణు, జ్ఞానేందర్ రెడ్డి, ముసుగు మధుసూదన్ రెడ్డి, కత్రం నాగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పాలన అందించండి

**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణ ప్రజలకు మెరుగైన పాలన అందించాలని అందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తెలిపారు. ఆదివారం నూతనంగా కోదాడ మున్సిపాలిటీకి చైర్మన్ గా ఎన్నికైన సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు లు హైదరాబాదులో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపించి రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ ను మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అభయాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం





**బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలు విగ్రహ ప్రతిష్టలు**

**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలోని అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములు15వ తారీకు నుండి ప్రారంభమయ్యాయి. సోమవారం అభయాంజనేయ స్వామి నాభిశిల ముత్యాలమ్మ తదితర దేవత విగ్రహాల ప్రతిష్ట జరగనుంది. వారం నుంచి గ్రామంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతి ఇంటిపై అభయాంజ నేయ స్వామి జండాలను ఆవిష్కరించారు ప్రధాన రహదారి సహా అంతర్గత రహదారులను విద్యుత్ దీపాలతో అలంకరించారు ధ్వజస్తంభ ఊరేగింపును నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం వివరాలను ఇంగువ ఆంజనేయ శర్మ వివరిస్తూ హెూమాలు చక్ర బంధం వంటి పూజా కార్యక్రమాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించామని తెలిపారు ఆదివారంనాడు కృష్ణా గోదావరి గంగా తుంగభద్ర రామేశ్వరం నదుల నుండి నీరు తీసుకుని శ్రీ అభయాంజ నేయ స్వామి బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలకు ఒంటె అన్ని నదుల నుండి నీరు తీసుకుని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలిపారు అన్ని నదుల నుండి మట్టి సముద్రం నుండి నీరు ఇసుకను ఏనుగు పాదం మట్టి గుర్రాల పాదం నుంచి మట్టి తీసుకుని వచ్చి అభిషేకాలు నిర్వహించామని తెలియజేశారు అనంతరం1000 లీటర్ల పాలతోవిగ్రహాలకు అభిషేకాలు నిర్వహించామని, సాయంత్రం పూలతో అభిషేకాలు నిర్వహించామని, తెలిపారు సోమవారం ఉదయం ప్రాతఃకాల పూజలతో 10 గంటల నుండి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ప్రారంభమవుతాయని ఆంజనేయ శర్మ తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విగ్రహాలు ప్రతిష్ట రోజున 20వేల మందికి మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించాలని కమిటీ నిర్వాహకులు తెలిపారు.


# బోనకల్ ప్రాంతానికి చెందిన మూవీ టీవీ ఎన్నికల్లో గెలవడం గర్వకారణం

**తాసిల్దార్ పొన్నం చందర్**

**వాస్తవా నేస్తం,బోనకల్:** మండలానికి చెందిన వ్యక్తి హైదరాబాద్ సినిమా ఇండస్ట్రీస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా గెలవడం గర్వకారణం అని మండల తాసిల్దార్ పొన్నం చందర్ అన్నారు. స్థానిక రైతు వేదికలో తాసిల్దార్ పొన్నం చందర్ గిరిజన నాయకులతో కలిసి మూవీ టీవీ ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాస్ రాథోడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సినీ ఇండస్ట్రీలో ఆర్టిస్టుగా ఎదగాలంటే ఎంతో కష్టపడాలని అలాంటిది ఆర్టిస్టు గా కొనసాగుతూ ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందటం నిజంగా బోనకల్ ప్రాంతానికి గర్వకారణమని ఆయన రాథోడ్ ను అభి నందించారు. టాలెంట్ ఉన్నవారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని దానినీ సద్వినియోగం చేసుకోవడం వారిపై ఆధారపడి ఉంటుందని, ఏది ఏమైనా మా ప్రాంత గిరిజన బిడ్డ సినిమా ఇండస్ట్రీలో కొనసాగటం శుభ పరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, గుగులోతు స్వామి, గుగులోతు పంతులు నాయక్, గుగులోతు శ్రీను, మొగులూరు రామకృష్ణ, పిచ్చేశ్వరరావు నాయక్, గుగులోతు నరేష్, భూక్యా సైదా గురక, బానోతు మురళి తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన పులిమామిడి రాజు



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పగూర్ గ్రామానికి చెందిన నదర్ లక్ష్మణ్ కు మెదడులో రక్తం గడ్డ కట్టి ఆపరేషన్ ఐయి బాధ పడుతున్న కుటుంబాన్ని, అదేవిధంగా గంజి గూడెం కు చెందిన ముస్లిం అమ్మాయికి అపెండెక్స్ అయి ఆసుపత్రి నందు చేరిన కుటుంబాన్ని మరియు రేండ్లపల్లి గ్రామానికి చెందిన రాములు పొలం దగ్గర కాలు జారి పడడంతో వెన్నుపూస వెముక విరిగి ఆపరేషన్ చేసుకున్న వారిని ఈ రోజు సంగారెడ్డి జిల్లా బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు పరామర్శించి వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుధాకర్, మణికంఠ, నల్ల సాయి కిరణ్, అనిల్, గుణాకర్, చిన్న, వెంకట్, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, సోమశంకర్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్ ప్రభు మందిరము బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు మందిరము వారు నిర్వహిస్తున్న శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వాముల 27 వ బ్రహ్మోత్స వము,19 వ దిండి మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం నాడు బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజుకు ఆలకమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమము ఫిబ్రవరి 19 వ తేది నుండి ప్రారంభ మై 23 వ తేదీ రోజున ముగిస్తుందని, ప్రతి రోజు అఖండ నామ స్మరణ ఉంటుందని, ఈ కార్యక్రమము శ్రీ సద్గురు బబన్ రాజ్ మహారాజ్ చైనయాజి గారి పర్యవేక్షణలో శ్రీ గణపతి హవనము, మహాభిషేకము, హారతి, తీర్థ ప్రసాద వితరణ, మహా ప్రసాద వినియోగము జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో దత్తు, శివ చంద్ర, రాజేష్, ప్రభు, దిలీప్, చిదానందం, నర్సింహారావు, విజయ్ కుమార్, బాంచ లక్ష్మయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం వార్షికోత్సవ వారోత్సవాలు


**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట పట్టణం హట్కర్ పేట లో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం ఈనెల 21న 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రారంభమైంది. ఉదయం అభిషేకం వీరయ్య స్వామి దన సిరి అప్ప ఆధ్వర్యంలో మందిర నిర్వాహకులు పాదపూజ నిర్వహించి 25 మంది దంపతులచే గణపతి హెూమము నిర్వహించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఆలయ కమటీ అధ్యక్షులు వారధి బస్వరాజ్ వారు మాట్లాడుతూ.. బుధవారం 25 వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గణపతి హెూమంలో పాల్గొన్నారు. ఈ ధార్మిక కార్య క్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షులు శివచంద్ర కుమార్ పాటిల్,



కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాష్, కాశీనాథ్, కనక బుచప్ప, మీడియా కోఆర్డినేటర్ సంపత్ కుమార్,ప్రవీణ్ కుమార్, శ్రీశైలం హాజరయ్యారు.

# స్థానిక వార్తలు

## టీ హబ్‌లో ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్



హైదరాబాద్ : అపోలో టైర్స్‌తో కలిసి ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్‌ను నిర్వహిస్తున్నామని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. వరల్డ్ లీడింగ్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌తో కలిసి సాటర్న్ ఎఫ్1 పేరుతో ఈ చాలెంజ్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. డిజైన్ థింకింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్విన్, ఐవోటీ, ఆర్‌పీఏ, ఏఆర్, వీఆర్ వంటి టెక్నాలజీ స్టార్టప్ కార్యకలాపాలను నిర్వహించే వారిని ప్రోత్సహించడమే లక్ష్యం.

## నోవార్టిస్ ఇండియాలో రెడ్డీస్‌కు వాటా.. మెజార్టీ వాటా కొనుగోలు యత్నాల్లో హైదరాబాదీ సంస్థ!




**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ ఫార్మా దిగ్గజం నోవార్టిస్ ఏజీ.. భారత్‌లో తన వ్యాపారాన్ని పూర్తిగా వదిలించుకోవాలని చూస్తున్నది. దీంతో ఇక్కడి సంస్థలో మెజార్టీ వాటాను విక్రయించడానికి సిద్ధమైంది. నోవార్టిస్ ఇండియాలో తనకున్న 70.68 శాతం వాటాను విక్రయించనున్నట్లు ప్రకటించిన మరుక్షణమే దేశీయ సంస్థలు ఈ వాటాను చేజిక్కించుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ఇప్పటికే పలు సంస్థలు ఆసక్తి చూపగా.. తాజాగా ఈ జాబితాలోకి హైదరాబాదీ సంస్థ డాక్టర్ రెడ్డీస్ రేస్‌లోకి వచ్చింది. నోవార్టిస్‌కు చెందిన దేశీయ వ్యాపారాన్ని కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నట్లు రెడ్డీస్ వర్గాలు సూచనప్రాయంగా తెలిపారు. ఔషధాల పరిధిని మరింత విస్తరించడానికి, ప్రీమియం సెగ్మెంట్ వాటాను పెంచుకోవాలనే ఉద్దేశంతో సంస్థ ఉన్నది. నోవార్టిస్‌కు భారత్‌లో 8,100 మంది ఉద్యోగులు ఉన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.378.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. భారత్‌లో నోవార్టిస్ గ్రూపు..నోవార్టిస్ ఇండియా లిమిటెడ్, నోవార్టిస్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సర్వీసులు అందిస్తున్నది.

## ఎల్ఐసీ.. టీసీఎస్ సహా ఆరు సంస్థల ఎం-క్యాప్

# రూ.71,414 కోట్లు లాస్ ఇలా..!




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.71,414 కోట్లు కోల్పోయాయి. వాటిల్లో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) భారీగా నష్టపోయాయి. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీ ఎయిర్ టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.71,414.03 కోట్లు కోల్పోయాయి. మరోవైపు భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి రూ.62,038.86 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెంచుకున్నాయి. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 831.15 పాయింట్లు (1.16శాతం) నష్టపోయింది. ఎల్ఐసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.26,217.12 కోట్లు పతనంతో రూ.6,57,420.26 కోట్ల వద్ద నిలిచింది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.18,762.61 కోట్లు నష్టపోయి రూ.14,93,980.70 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,539.84 కోట్ల పతనంతో రూ.5,05,092.18 కోట్ల వద్ద నిలిచింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.11,548.24 కోట్లు కోల్పోయి 5,58,039.67 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.703.60 కోట్ల నష్టంతో రూ.6,30,340.9 కోట్ల వద్ద ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ కరూ.642.62 కోట్ల పతనంతో రూ.19,76,493.92 కోట్ల వద్ద స్థిర పడింది. బిలియనీర్ ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్.. బుధవారం ట్రేడింగ్‌లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో రూ.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్క్ దాటిన తొలి సంస్థగా నిలిచింది. అదే రోజు రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్టం రూ.2,968.40 కి చేరుకున్నది. అంతకుముందు మంగళవారం కూడా రూ.20లక్షల కోట్ల ఎం-క్యాప్ మార్కును దాటినా.. ట్రేడింగ్ ముగిసే సమయానికి రూ.19.93 లక్షల కోట్ల వద్ద ముగిసింది. ఇదిలా ఉంటే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,220.07 కోట్లు పెరిగి 6,73,585.09 కోట్ల వద్ద స్థిర పడింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.13,592.73 కోట్లు పెరిగి రూ.7,06,573.08 కోట్ల వద్ద ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.12,684.58 కోట్లు పెరిగి రూ.10,78,493.29 కోట్ల వద్ద నిలిచింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.8,541.48 కోట్లు పుంజుకుని రూ.7,17,796.25 కోట్ల వద్ద ముగిసింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఎల్ఐసీ, భారతీ ఎయిర్ టెల్, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ నిలిచాయి.

# పిల్లల కోసం అమృత్‌బాల్

**ముంబై :** ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. పిల్లల కోసం 'అమృత్‌బాల్' పేరిట ఓ సరికొత్త పాలసీని పరిచయం చేసింది. ఇదో వ్యక్తిగత, సేవింగ్స్, జీవిత బీమా, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ ప్లాన్. పిల్లల ఉన్నత విద్య, ఇతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ పాలసీని రూపొందించారు. ఏజెంట్లు, ఇతర మధ్యవర్తుల ద్వారా దీన్ని కొనవచ్చు. సంస్థ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ కొనుక్కోవచ్చు. 30 రోజులు-13 ఏండ్ల పిల్లలు అర్హులు. మెచ్యూరిటీ కనీస వయస్సు 18 ఏండ్లు. గరిష్ఠం 25 సంవత్సరాలు. షార్ట్ ప్రీమియం పేమెంట్ టర్మ్ 5, 6 లేదా 7 ఏండ్లు. కనీస పాలసీ టర్మ్ కోసం లిమిటెడ్ ప్రీమియం పేమెంట్ 10 ఏండ్లు. సింగిల్ ప్రీమియం పేమెంట్ కోసం 5 ఏండ్లు. గరిష్ఠ పాలసీ టర్మ్ కోసం లిమిటెడ్/సింగిల్ ప్రీమియం పేమెంట్ 25 ఏండ్లు. పీవోఎస్పీ-ఎల్ఐ/సీపీఎస్సీ-ఎస్పీవీ ద్వారా పొందే పాలసీలకు 20 ఏండ్లు. మినిమం సమ్ అష్యూర్డ్ రూ.2 లక్షలు. గరిష్ఠ బేసిక్ సమ్ అష్యూర్డ్ కోసం పరిమితి లేదు (షరతులు వర్తిస్తాయి). షరతులకు లోబడి పాలసీ వ్యవధిలో రుణ సదుపాయం లభిస్తుంది. అర్హత నిబంధనలకు లోబడి అదనపు ప్రీమియం చెల్లిస్తే ఎల్ఐసీ ప్రీమియం వైవర్ బెనిఫిట్ రైడర్ సదుపాయం. హై బేసిక్ సమ్ అష్యూర్డ్, ఆన్‌లైన్ సేల్ కింద పూర్తయిన ప్రతిపాదనకు రిబేటు. మెచ్యూరిటీ మొత్తాన్ని పొందేందుకు 5, 10 లేదా 15 ఏండ్ల వాయిదాల్లో సెటిల్మెంట్ ఆప్షన్లు. మెచ్యూరిటీ సమ్ అష్యూర్డ్‌లపై పాలసీ వ్యవధిలో గ్యారంటీడ్ అడిషన్స్.




## రాజ్‌కోట్ టీమిండియాదే..

# చిత్తుగా ఓడిన ఇంగ్లండ్..

ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యం సాధించింది. రాజ్‌కోట్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో భాగంగా నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఎదుట 557 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్.. బెన్‌స్టోక్స్ సేనను 39.4 ఓవర్లలో 122 పరుగుల కే ఆలౌట్ చేసి 434 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. పరుగుల పరంగా టెస్టులలో భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. బజ్‌బాల్ ఆటతో ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్న ఇంగ్లండ్ బ్యాటర్లు.. రెండో ఇన్నింగ్స్‌లో బాదుడు సంగతి పక్కనబెడితే కనీసం బంతిని డిఫెండ్ చేయడానికి కూడా నానా తంటాలుపడ్డారు. ఆ జట్టు డిఫెన్స్‌లో పడి అసలు ఆటను మరిచిపోయి త్వరత్వరగా వికెట్లను చేజార్చుకుంది. రవీంద్ర జడేజా మరోసారి ఫైఫర్‌తో మెరవగా, కుల్‌దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్, బుమ్రాలకు ఒక వికెట్ దక్కింది. 196-2 పరుగుల ఓవర్ నైట్ స్కోరు వద్ద నాలుగో రోజు ఆట మొదలుపెట్టిన భారత్.. ఆది నుంచి ధాటిగానే ఆడింది. శుభ్‌మన్ గిల్ (91) సెంచరీ మిస్ చేసుకున్నా మరోసారి విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. మూడో రోజు చివర్లో వెన్నునొప్పితో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన యశస్వీ జైస్వాల్ (214 నాటౌట్).. నాలుగో రోజు బ్యాటింగ్‌కు వచ్చి ఇంగ్లండ్ బౌలర్లను ఆటాడుకున్నాడు. సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడ్డ అతడు.. ఈ సిరీస్‌తో పాటు కెరీర్‌లో రెండో డబుల్ సెంచరీ



సాధించాడు. అతడికి తోడుగా సర్ఫరాజ్ ఖాన్ (68 నాటౌట్) కూడా మెరవడంతో భారత్.. రెండో రోజు టీ విరామానికి ముందు 430-4 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకుని భారత్.. ఇంగ్లండ్ ఎదుట 557 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

**ఇంగ్లండ్ టపటప..**

భారీ ఛేదనలో ఇంగ్లండ్ బజ్‌బాల్ ఆటతో దూకుడుగా ఆడి భారత్‌కు ధీటుగా బదులిస్తుందేమోనని ఇంగ్లండ్ అభిమానులతో పాటు క్రికెట్ ఫ్యాన్స్ కూడా ఆశించారు. కానీ ఆ జట్టు అసలు మూడు ఓవర్ల దాకా పరుగుల ఖాతానే తెరలేదు. బాదుడు మంత్రాన్ని వాడే ఇంగ్లండ్.. అసలు అదేంటో తమకు సంబంధం లేదన్నట్టుగా ఆడారు. లక్ష్యం భారీగా ఉందని బెదిరారో లేక ఎలాగూ గెలవలేమన్న నిస్పహాయతో ఏమో గానీ ఇంగ్లండ్ బ్యాటర్లు వచ్చినోళ్లు వచ్చినట్టే వెనుదిరిగారు. భారత స్పిన్నర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఒకవైపు జడేజా, మరోవైపు కుల్దీప్‌లు ఇంగ్లండ్‌ను ఆటాడుకున్నారు. ఆఖర్లో అశ్విన్ కూడా వారికి జతకలవడంతో ఇంగ్లండ్.. 122 పరుగులకే ఆలౌట్ అయింది. ఇన్నింగ్స్ ఆదిలోనే బెన్ డకెట్ (4)ను జురెల్ అద్భుతంగా రనౌట్ చేయడంతో ఇంగ్లండ్ వికెట్ల పతనం మొదలైంది. ఆతర్వాత కొద్దిసేపటికే జాక్ క్రాలే(11)ను బుమ్రా వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఒలీ పోప్ (3), జో రూట్ (7), జానీ బెయిర్ స్టో (4)లను రవీంద్ర జడేజా పెవిలియన్ చేర్చాడు. ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్ (15)తో పాటు రిహాన్ అహ్మద్ (0)లను కుల్‌దీప్ ఔట్ చేశాడు. కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్న బెన్ ఫోక్స్ (16) నూ జడ్డూనే బలిగొన్నాడు. 36 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 16 పరుగులు చేసిన టామ్ హార్ట్లీని అశ్విన్ బౌల్డ్ చేశాడు. చివర్లో 15 బంతుల్లోనే 31 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను వంద పరగులు దాటించిన మార్క్ వుడ్.. జడేజా ఔట్ చేయడంతో ఇంగ్లండ్ కథ ముగిసింది.

## పూరన్, వసీం విధ్వంసకాండ.. తొలిసారి టైటిల్‌ను ముద్దాడిన ముంబై


ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు టైటిళ్లు గెలుపొందిన ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఖాతాలో మరో టైటిల్ చేరింది. టీ20 లీగ్స్‌లో తమకు ఎదురేలేదని చాటుతూ ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్ జట్టు చాంపియన్‌గా అవతరించింది. తొలిసారి టైటిల్ కైవసం చేసుకుంది. శనివారం దుబాయ్ క్యాపిటల్స్‌తో జరిగిన ఫైనల్లో 45 పరుగుల తేడాతో విజయం సాధించింది. టైటిల్ పోరులో నికోలస్ పూరన్(57 27 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సర్లు), మహమ్మద్ వసీం(43)లు చితక్కొట్టడంతో ముంబై ప్రత్యర్థి ముందు 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. కొండంత ఛేదనలో దుబాయ్ ఆటగాళ్లు ఒక్కరు కూడా హాఫ్ సెంచరీ కొట్టలేకపోయారు. కెప్టెన్ సామ్ బిల్లింగ్స్(40) పోరాడినా ఇతరుల నుంచి సహకారం




అందకపోవడంతో దుబాయ్ జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ ఎమిరేట్స్ జట్టు 3 వికెట్ల నష్టానికి 208 రన్స్ కొట్టింది. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన పూరన్(57) హాఫ్ సెంచరీతో కదం తొక్కగా.. అంద్రే ఫ్లెచర్(53), మహమ్మద్ వసీం(43)లు దంచికొట్టారు. భారీ ఛేదనలో దుబాయ్ క్యాపిటల్స్ టాపార్డర్ విఫలమైంది. కెప్టెన్ సామ్ బిల్లింగ్స్(40), టామ్ బాంటన్(35)లు మాత్రమే రాణించారు. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, విజయకాంత్ వియస్కాంత్‌లు చెరో రెండేసి వికెట్లు పడగొట్టడంతో దుబాయ్ 163 పరుగులకే పరిమితమైంది. పూరన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికవ్వగా.. సికిందర్ రజాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.


# స్పోర్ట్స్

## డివిలియర్స్, గేల్ కాదు.. ఐపీఎల్‌లో నన్ను భయపెట్టింది అతడే





భారత జట్టు గొప్ప ఓపెనర్లలో ఒకడైన గౌతం గంభీర్ ఆటతో పాటు వివాదాలతోనూ బాగా పాపులర్ అయ్యాడని తెలిసిందే. నిరుడు ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీతో మైదానంలోనే గొడవ పడి వార్తల్లో నిలిచిన గౌతీ.. తాజాగా తన ఐపీఎల్ రోజులను గుర్తు చేసుకున్నాడు. స్టార్ స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడిన గంభీర్.. తనను ఎక్కువ భయపెట్టిన ఆటగాడి పేరు చెప్పాడు. విధ్వంసక ఆటగాళ్లు ఏబీ డివిలియర్స్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్‌ల కంటే తనను ముంబై ఇండియన్స్ కెప్టెన్ ఎక్కువగా భయపెట్టాడని గౌతీ వెల్లడించాడు. 'ఐపీఎల్‌లో నాకు నిద్రలేని రాత్రులు మిగిల్చిన ఆటగాడు ఒక్కడే. అది డివిలియర్స్, గేల్ మాత్రం కాదు. మరి ఎవరంటే.. రోహిత్ శర్మ. అందుకనే అతడు క్రీజులోకి వచ్చాడంటే నేను ఎప్పుడూ ప్లాన్ ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీలతో సిద్ధంగా ఉండేవాడిని. ఒకవేళ సునీల్ నరైన్ కోటా పూర్తయితే ఆ తర్వాతి 16 ఓవర్లు ఎవరితో వేయించాలి? అని ఆలోచించేవాడిని. ఎందుకంటే.. రోహిత్ ఉన్నాడంటే ఓవర్‌కు 30 రన్స్ అలవోకగా పిండుకున్నాడు. అందుకనే అతడు నన్ను ఎక్కువగా భయపెట్టేవాడు. ఐపీఎల్‌లో హిట్‌మ్యాన్‌ను ఆపగలిగేవాళ్లు లేరు అని గౌతీ తెలిపాడు. టీమిండియా ఓపెనర్‌గా 2011 ఫైనల్లో విలువైన ఇన్నింగ్స్ ఆడిన గంభీర్.. ఐపీఎల్‌లో కెప్టెన్‌గానూ సక్సెస్ అయ్యాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంఛైజీకి రెండు ట్రోఫీలు అందించాడు. ఆ తర్వాత మెంటార్ అవతారమెత్తిన గౌతీ 16వ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ను ప్లే ఆఫ్స్‌కు చేర్చాడు. అయితే.. అనూహ్యంగా 17వ సీజన్ మినీ వేలానికి ముందు అతడు కోల్‌కతాకు మారాడు. దుబాయ్‌లో జరిగిన వేలంలో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్‌ను కేకేఆర్ రికార్డు ధరకు కొనడంలో కీలక పాత్ర పోషించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17 వ సీజన్ మార్చి 23న ప్రారంభం అయ్యే అవకాశముంది. అయితే.. బీసీసీఐ మాత్రం అధికారికంగా షెడ్యూల్ మాత్రం విడుదల చేయలేదు. 2024 ఎడిషన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగుపెట్టనుంది.



# ఆ పదం తొలగించండి

### సాయిధరమ్ తేజ్ సినిమాకు టీఎస్ న్యాబ్ నోటీసులు

మెగా కాంపౌండ్ హీరో సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'గాంజా శంకర్' సినిమా పేరుపై వివాదం నెలకొన్నది. గాంజా శంకర్ టైటిల్‌పై నార్కొటిక్ బ్యూరో ఆగ్రహం వ్యక్తంచేసింది. సినిమా పేరులో గంజాయి పదం తొలగించాలని సూచించింది. సినిమా పేరు మార్చాల్సిందేనంటూ చిత్ర యూనిట్‌కు టీఎస్ న్యాబ్ పోలీసులు నోటీసులు జారీచేశారు. మూవీ ట్రైలర్ కూడా యువతపై ప్రభావం చూపేలా ఉన్నదని, దానిని కూడా మార్చాలని ఆదేశించారు. సినిమాలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అభ్యంతకరమైన దృశ్యాలుంటే ఎన్డీపీఎస్-1985 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సినిమా ఆర్టిస్టులు, ఇతర సెలబ్రిటీలు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నది. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ప్రోత్సహించే సన్నివేశాలు ఉంటే తొలగించాలని తెలిపారు. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ఎట్టిపరిస్థితుల్లో చూపెట్టవద్దని ఆదేశించారు.





# విమాన ప్రమాదం నుంచి తప్పించుకున్న నేషనల్ క్రష్

'యానిమల్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్న. ఈ సినిమా ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టింది. అయితే వరుస షూటింగ్‌లతో బిజీగా ఉన్న రష్మికకు తాజాగా చేదు అనుభవం ఎదురైంది. ఆమె తృటిలో విమాన ప్రమాదం నుంచి తప్పించుకుంది. రష్మిక ఇటీవల ముంబయి నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణించింది. అయితే రష్మిక ప్రయాణిస్తున్న విమానంలో సాకేంతిక సమస్య ఏర్పడడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటనతో రష్మిక ఎంతో కంగారు పడింది. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు. ఇక రష్మికతో పాటు టాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా దాస్ కూడా విమానంలో ఉన్నారు. అయితే ఈ ఘటన అనంతరం ఇదే విషయాన్ని రష్మిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేస్తూ.. ఈరోజు మేము చావు నుంచి తప్పించుకున్నాము' అంటూ శ్రద్ధాకపూర్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేసింది. దీంతో రష్మిక పోస్ట్ వైరల్ అయింది.




# ఏడాది పూర్తి చేసుకున్న వినరో భాగ్యము విష్ణు కథ!!

టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం గతేడాది ఏకంగా మూడు సినిమాలతో అలరించాడు. వినరో భాగ్యము విష్ణుకథ మూవీతో సూపర్ హిట్ కొట్టాడు. ఈ చిత్రంలో కాశ్మీరా పరదేశి హీరోయిన్‌గా నటించింది. చిత్రంలో కాశ్మీరా పరదేశి హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత వచ్చిన రూల్స్ రంజన్, మీటర్ చిత్రాలతో ఫర్వాలేదనిపించాడు. గతేడాది ఫిబ్రవరి 18న విడుదలైన వినరో భాగ్యము విష్ణుకథ మొదటి ఏడాది పూర్తి చేసుకుంది. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్ బ్యానర్ లో బన్నీ వాసు నిర్మించారు. నూతన దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందింది. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం అద్భుతమైన నటనతో మెప్పించారు. సకుటుంబంగా ప్రేక్షకులు చూసే మంచి కథా కథనాలతో అందరినీ ఆకట్టుకుంది సినిమా. మీడియా నుంచి పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకున్న వినరో భాగ్యము విష్ణు కథ మల్టీ జానర్ మూవీగా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకుంది. కిరణ్ అబ్బవరం ఇలాంటి తరహా చిత్రాలు మరిన్ని చేయబోతున్నారు. ప్రస్తుతం ఆయన దిల్ రూబా అనే సినిమాతో పాటు సొంత ప్రొడక్షన్‌లో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.



# విజయ్‌పై అలాంటి వీడియో..

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ యంగ్ హీరో ప్రస్తుతం ఫ్యామిలీ స్టార్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి పరశురామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే యూత్‌లో విజయ్‌కు ఉన్న మామూలు క్రేజ్ లేదు. రౌడీ హీరోగా అభిమానుల్లో గుండెల్లో చోటు సంపాదించుకున్నారు. అంతే కాదు.. మన హీరో గ్లామర్‌కు అమ్మాయిలు సైతం ఫిదా అవుతుంటారు. అలాంటి గ్లామర్ మనోడి సొంతం. తాజాగా ఈ జాబితాలో విద్యార్థినిలు కూడా చేరిపోయారు. అదేంటో ఓ లుక్కేయండి. తాజాగా ఇద్దరు విద్యార్థినిలు చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ఈ వీడియోను విజయ్ దేవరకొండ చూసి కామెంట్ చేస్తేనే మేము పరీక్షలకు ప్రిపేర్ అవుతాం అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. ఇది కాస్తా నెట్టింట పెద్దఎత్తున వైరలవడంతో ఏకంగా విద్యార్థినిలు చేసిన వీడియోకు విజయ్ దేవరకొండ రిప్లై ఇచ్చారు. 'మీరు పరీక్షల్లో 90 శాతం మార్కులు తెచ్చుకుంటే.. కచ్చితంగా మిమ్మల్ని కలుస్తా' అంటూ ఫ్యామిలీ స్టార్ హీరో కామెంట్ చేశారు. విద్యార్థినిలు అభిమానంతో వీడియో చేసినా.. విజయ్ స్పందించిన తీరు చూస్తే ఆయన సింప్లీసిటీ ఏంటో అర్థమవుతోంది. ఇది చూసిన విజయ్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com